Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 10

గురువారం, సెప్టెంబరు 11, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత




న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 : పొరుగు దేశం నేపాల్‌లో నెలకొన్న తీవ్ర రాజకీయ సంక్షోభం ప్రభావం భారత్‌పై పడింది. అవినీతి, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా యువత చేపట్టిన హింసాత్మక నిరసనలతో ఆ దేశం అట్టుడుకుతోంది. ప్రజాందోళనల ధాటికి ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారత్ తన సరిహద్దుల్లో

(మిగతా 2వ పేజీలో)



## రోల్‌మోడల్‌గా రేవంత్

### ఇంటి గోడను కూల్చేయమని ఆదేశం

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 10, (వాయిస్‌టుడే)

కొన్ని విషయాలలో రేవంత్ తీరు అందరికీ నచ్చకపోవచ్చు. ముఖ్యంగా కేసీఆర్ మీద మాట్లాడే మాటలు.. చేసే విమర్శలు ఇతరులకు ఇబ్బందికరంగా ఉండవచ్చు. కొన్ని విషయాలలో మాత్రం అతడు చేసే పనులు గొప్పగా ఉంటున్నాయి. అలాంటివి ప్రజాస్వామ్యం మీద కొంతలో కొంత నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. వాస్తవానికి ఒక నాయకుడిని బలంగా నిలబెట్టేవి.. జనాలలో బలంగా ప్రొజెక్ట్ చేసేవి ఇవే. కొన్ని మీడియా సంస్థలు ఇలాంటి వాటిని పట్టించుకోకపోయినప్పటికీ.. అప్పుడప్పుడు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇలాంటి విషయాలను బయటపెడుతోంది. సరిగ్గా కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం బయటపెట్టిన వీడియో ద్వారా ఇది వెలుగులోకి వచ్చింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాలోని కొండారెడ్డిపల్లి. ప్రస్తుతం ఆ గ్రామంలో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు విస్తరణకు ముఖ్యమంత్రి ఇంటి చుట్టూ ఉన్న రక్షణ గోడ ప్రధాన అడ్డంకిగా మారింది. వాస్తవానికి ముఖ్యమంత్రి ఆ గోడను తొలగించడానికి ఒప్పుకోరని.. పనులు ఆగిపోతాయని ఓ పార్టీ అనుకూల మీడియా తెగ ప్రచారం చేసింది. కానీ ఆ ప్రచారానికి భిన్నంగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు.. తన ఇంటి రక్షణ కూడా తొలగించడానికి ఆయన అనుమతి ఇచ్చారు. తద్వారా రోడ్డు పనులు ఆగిపోకుండా చూశారు.. దీంతో ముఖ్యమంత్రి ఇంటి చుట్టూ ఉన్న రక్షణ కూడాను తొలగించారు. దీంతో పనులు జరిగిపోతున్నాయి. రోడ్డు విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రజల ఇబ్బందులు కూడా తీరబోతున్నాయి.కౌన్సిలర్ అయితేనే రకరకాలుగా హంగామా చేసే రోజులు ఇవి . తమ అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఇష్టానుసారంగా ప్రవర్తించే

(మిగతా 2వ పేజీలో)




## ఇందిరమ్మ రాజ్యమంటే ఇండ్లు కూలగొట్టడమే

కాంగ్రెస్ అహంకారానికి ఓటుతో బుద్ధిచెప్పాలి

హైడ్రా పేరుతో బిల్డర్లను బెదిరిస్తూ కాంగ్రెస్ నేతలు కోట్లకు కోట్లు దోచుకుంటున్నారు.

జూబ్లిహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటేస్తే మీ ఇంటిని కూలగొట్టే లైసెన్స్ ఇచ్చినట్టే.


రేవంత్ రెడ్డి బీజేపీ ముఖ్యమంత్రి. మోడీ కనుసన్నల్లో పనిచేస్తున్న నిజాన్ని మైనార్టీలు తెలుసుకోవాలి.

తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలను ఆపేస్తామంటూ కాంగ్రెస్ బెదిరిస్తోంది

తెలంగాణ భవన్‌లో జూబ్లిహిల్స్ నియోజకవర్గ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తమకు ఓటు వేయకపోతే సంక్షేమ పథకాలు ఆపేస్తామంటూ ప్రజలను కాంగ్రెస్ బెదిరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా పేరుతో బిల్డర్ల దగ్గర దోచుకున్న అవినీతి సొమ్మును ఉప ఎన్నికలో పంచి గెలవడానికి రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ప్రజలకు ఒక్క మంచి పని కూడా చేయని రేవంత్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలిచేందుకు అడ్డదారులు తొక్కుతున్నారని మండిపడ్డారు. ఇవాళ తెలంగాణ భవన్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహ్మత్ నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన కేటీఆర్, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తమ అసమర్థతను అప్పులపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్న కాంగ్రెస్‌ను ప్రజలు తీవ్రంగా ద్వేషిస్తున్నారన్నారు. ఇటీవల గణేష్ నిమజ్జనానికి వెళ్లిన సీఎం రేవంత్‌ను ప్రజలు ఏ మాత్రం పట్టించుకోలేదన్న కేటీఆర్, ప్రభుత్వంతో ప్రజలు డిస్‌కనెక్ట్ అయ్యారనడానికి అదే నిదర్శనమన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇండ్లు కూలగొట్టడమేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో చేరలేదన్న అక్కసుతో బీఆర్ఎస్ కార్యకర్త సర్దార్ ఇంటిని కూల్చివేస్తే ఆయన ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా తన ఇల్లు కూలగొడుతుందన్న భయంతో కూకట్‌పల్లిలో బుచ్చమ్మ అనే మహిళ ప్రాణాలు తీసుకుందని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే తమ ఇండ్లను కూలగొట్టేందుకు ప్రభుత్వానికి లైసెన్స్ ఇచ్చినట్టే అని హెచ్చరించారు. డబ్బున్న పెద్దల జోలికి హైడ్రా పోదన్న కేటీఆర్, దుర్గం చెరువులో అక్రమంగా

(మిగతా 2వ పేజీలో)



## జూబ్లీ హిల్స్ టిక్కెట్ సునీతకే..

### అందరి ఆశీస్సులు ఉన్నాయన్న కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో సర్వే చేయిస్తున్నామని, ఈ నియోజకవర్గంలో పరిస్థితి బాగుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కొన్ని బస్తీల్లో వెనుకంజలో ఉన్నామని, అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో జూబ్లీహిల్స్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ చివరి వారం లేదా నవంబర్ మొదటి వారంలో ఉప ఎన్నిక ఉంటుందని చెప్పారు.మాగంటి సునీతకు అందరి ఆశీస్సులు ఉంటాయని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. ఈ ఉప ఎన్నికల్లో భారీ మెజార్టీతో పార్టీని గెలిపించడమే గోపీనాథ్‌కు సరైన నివాళి అని పేర్కొన్నారు. ఓటుకు రూ. 5 వేలు పంచితే గెలుస్తామని కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి సోదరుడు చెరువులో ఇళ్లు కట్టినా హైడ్రా వెళ్లడం లేదని, కానీ పేదల బస్తీలకు వెళ్లి కూలగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు ఉంటే తొలగించాలని

(మిగతా 2వ పేజీలో)

## కంటిలో నలుసులా రాజగోపాలరెడ్డి




హైదరాబాద్, సెప్టెంబర్ 10, (వాయిస్ టుడే )

తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంపై కొంత కాలంగాధిక్కార స్వరం వినిపిస్తున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. తనకు మంత్రి పదవి విషయంలో దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించడంలేదన్న అభిప్రాయంతో ఉన్నారట ఈ హస్తం సీనియర్ నేత. దాంతో స్వరం పెంచుతున్నట్టు తెలుస్తోంది. ఆలస్యం అయినా ఫర్వాలేదు మంత్రి పదవి వస్తుందివేచి చూసే ఓపిక నాకుందని ఓవైపు అంటూనే సమయం, సందర్భం వచ్చినప్పుడు ఏ మాత్రం వదలకుండా రాష్ట్ర నాయకత్వంపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూనే ఉన్నారాయన. ఈ క్రమంలోనే. తాజాగా రీజినల్ రింగ్ రోడ్డు భూ బాధితులతో సమావేశమైన రాజగోపాల్ రెడ్డి ఆ సమావేశంలో చేసిన కామెంట్స్ కాకరేపుతున్నాయి. తన ధిక్కారాన్ని మరో రూపంలోకి మార్చి పోరుబాట ఎంచుకోవడం చర్చనీయాంశం అవుతోంది. అధికార పార్టీలో ఉండి కూడాప్రభుత్వం మీద పోరాటం కోసం రూట్ మార్చి టాప్ గేర్ వేశారా అనే చర్చ జరుగుతోంది కాంగ్రెస్ పార్టీలో. త్రిబుల్ ఆర్ దక్షిణ భాగం భూ భాదితుల కోసం ఎంతటి త్యాగానికైనా వెనకాడబోనంటూ గతంలో తన రాజీనామా ఎపిసోడ్‌ని గుర్తు చేస్తున్నారాయన. వ్యక్తిగతంగా నాకు అన్యాయం జరిగినా ఫర్వాలేదుగానీ మునుగోడు నియోజకవర్గ ప్రజలకు జరిగితే మాత్రం ఊరుకోను, ఎంతటి త్యాగానికైనా వెనుకాడబోను, రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ మార్చాల్సిందేనని డిమాండ్ చేస్తున్నారు ఎమ్మెల్యే.తన నియోజకవర్గ ప్రజలకు అన్యాయం జరిగే తాజా అలైన్‌మెంట్‌ను మునుగోడు ఎమ్మెల్యేగా ఎట్టి పరిస్థితుల్లో తాను ఒప్పుకునేది లేదని తేల్చిచెప్తున్నారు రాజగోపాల్‌రెడ్డి. అసలు మొత్తం దక్షిణభాగం అలైన్ మెంట్‌ని మార్చాల్సిందేనన్నది ఆయన లేటెస్ట్ డిమాండ్. అసలు ఎవరిని అడిగి దాన్ని ఆమోదించారని

(మిగతా 2వ పేజీలో)

## మరో 3 రోజులు వానలే వానలు





## హరీష్‌కు రాజకీయ మైలేజ్

మెదక్, సెప్టెంబర్ 10, (వాయిస్‌టుడే)

పడ్డవాడు ఎప్పుడూ చెడ్డవాడు కాదు.. పండ్లు ఉన్న చెట్టుకే రాళ్ల దెబ్బలు తగులుతాయి.. ఆ విషయం మరోసారి నిరూపితమైంది. బీఆర్ఎస్ కు నడిపించేది కేసీఆర్.. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. తండ్రిని, సోదరుడిని ఏమీ అనలేక మధ్యలో ఏ సంబంధం లేని హరీష్, సంతోష్ లను తన రాజకీయ చట్రంలో బంధించి బలి చేయాలనుకుంది కల్వకుంట్ల కవిత.. కానీ నీళ్లు ఏవో, పాలు ఏవో జనాలకు తెలుసు. అందుకే ఇప్పుడు జనాల్లో , సోషల్ మీడియాలో కవిత పలుచన అయిపోయింది.. హరీష్ రావుపై సానుభూతి పొంగిపొర్లుతోంది.బీఆర్ఎస్‌లో జరుగుతున్న పరిణామాలు ఇప్పుడు కొత్త దిశలోకి మళుతున్నాయి. ముఖ్యంగా కల్వకుంట్ల కవితపై సస్పెన్షన్ తర్వాత ఆమె చేసిన

(మిగతా 2వ పేజీలో)



## దిగొస్తున్న అమెరికా..

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే)

భారత్ మీద 50 శాతం టారిఫ్ అమలుచేస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి, వాణిజ్య ఒప్పందం కోసం తమ ప్రభుత్వం భారతదేశంతో చర్చలు కొనసాగిస్తోందని తెలిపారు. చైనాకు భారతదేశాన్ని కోల్పోయానని కామెంట్ చేసిన కొన్ని రోజులకే భారత్ తో ట్రేడ్ డీల్ కోసం చూస్తున్నట్లు ట్రంప్ ప్రకటన చేశారు. భారత ప్రధాని మోదీతో మాట్లాడేందుకు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్ సోషల్ లో ఒక పోస్ట్ చేశారు. “చాలా మంచి స్నేహితుడు అయిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో త్వరలో మాట్లాడటానికి ఎదురు చూస్తున్నాను. ఈ చర్చలు రెండు దేశాలు కోరుకున్న ఫలితాన్ని ఇస్తాయనే నమ్మకం ఉందన్నారు. “భారతదేశం, అమెరికా దేశాల మధ్య వాణిజ్య అవరోధాలను పరిష్కరించడానికి చర్చలు కొనసాగుతాయని ప్రకటించడానికి నేను సంతోషంగా ఉన్నాను. మన రెండు గొప్ప దేశాలకు విజయవంతమైన ముగింపు లభిస్తుంది” అని డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జి జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు పుతిన్ లు చైనాలోని టియాంజిన్ లోని SCO సమ్మిట్‌లో ఇటీవల సమావేశం అయ్యారు. భారతదేశం,

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే

గురువారం,
సెప్టెంబరు 11, 2025

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇండ్లు కూలగొట్టడమే



ఇల్లు కట్టుకున్న రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటిని కూల్చే దమ్ముందా అని ప్రశ్నించారు. అధికారం ఉందన్న అహంకారంతో పేదలను కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటుందని విమర్శించారు. కారు గర్తుకు ఓటేసి కాంగ్రెస్, రేవంత్ రెడ్డి అహంకారాన్ని బొందపెట్టాలని జూబ్లీహిల్స్ ప్రజలకు కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రధాని మోడీని పెద్దన్నలా భావించి ఆయన మార్గదర్శనంలో నడుస్తున్న బీజేపీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న సత్యాన్ని మైనార్టీలు ఇప్పటికైనా గుర్తించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించే బీజేపీ, మోడీ, సీబీఐ లాంటి అంశాల్లో కాంగ్రెస్ భావజాలానికి వ్యతిరేకంగా రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్‌కు ఓటేస్తే నరేంద్ర మోడీకి, బీజేపీకి వేసినట్టే అన్నారు. గడిచిన పదేళ్లలో మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శించారు. చరిత్రలో తొలిసారి మైనార్టీ మంత్రి లేకుండా ప్రభుత్వం కాంగ్రెస్ ఏర్పాటు చేసిందన్నారు. ఎమ్మెల్సీ ఇస్తామని మోసం చేయడంతో పాటు షాదీ ముబారక్, మైనార్టీ గురుకుల పాఠశాలలు వంటి సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసిందని చెప్పారు. ఇప్పటివరకు ఒక్క మైనార్టీ విద్యార్థికి కూడా స్కాలర్‌షిప్ అందించలేదన్నారు. రూ.4000 కోట్ల మైనార్టీ బడ్జెట్ ఇస్తామని ఇవ్వలేదని, కానీ పదేళ్లలో మైనార్టీల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 12,000 కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. 60 ఏళ్లుగా ముస్లింలను ఓటు బ్యాంకుగానే కాంగ్రెస్ వాడుకుందని కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక పెన్షన్లు పెంచలేదని, రైతుబంధు ఎగ్గొట్టారని, ఆడబిడ్డలకు నెలనెలా రూ.2500 ఇవ్వడం లేదన్నారు కేటీఆర్. అత్తా కోడళ్ల మధ్య రేవంత్ చిచ్చుపెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అడ్డగోలు అబద్దపు హామీల ప్రభావానికి గురై మోసపోయిన ప్రజలు ఈరోజు కాంగ్రెస్‌ను తీవ్రంగా ద్వేషిస్తున్నారని చెప్పారు. తమ అసమర్థతకు రాష్ట్ర ప్రభుత్వం అప్పులను కారణంగా చూపించి రేవంత్ రెడ్డి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడని మండిపడ్డారు. దివంగత నేత మాగంటి గోపినాథ్‌ను స్మరించుకున్న కేటీఆర్, ఎవరూ కోరుకోని ఉప ఎన్నిక ఇదన్నారు. గోపినాథ్ హఠాత్తుగా దూరమవుతారని ఊహించలేదని చెప్పారు. తన ఇబ్బందులను గోపినాథ్ ఎన్నడూ తమతో పంచుకోలేదన్నారు. రాజకీయ నాయకుల జీవితాలు బయటకి కనిపించేలా ఉండవన్న విషయం గోపినాథ్ కుటుంబాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. జూబ్లీహిల్స్‌లో ఏ ఒక్కరికి కష్టమొచ్చినా ఆదుకుని ప్రజల కోసం ఎన్నో మంచి పనులు చేసిన గోపినాథ్ కుటుంబానికి జూబ్లీహిల్స్ ప్రజలు అండగా నిలబడాలని విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారన్న కేటీఆర్, నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ పరిస్థితి మెరుగ్గా ఉందని పలు సర్వేలు చెబుతున్నాయన్నారు. కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేసి బంపర్ మెజార్టీ కోసం కృషి చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలోని అన్ని సీట్లను గెలిపించి ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలిచారన్న కేటీఆర్, అదే స్ఫూర్తితో జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకుని, హైదరాబాద్ గులాబీ అడ్డా అన్న సందేశాన్ని దేశానికి ఇవ్వాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 14వ తేదీలోపు ప్రతి ఇంటికి వెళ్లి గోపినాథ్ చేసిన పనులు, సేవలను ఓటర్లకు గుర్తుచేయాలని సూచించారు. బీఆర్ఎస్ అభిమానులు, సానుభూతిపరుల ఓట్లు గల్లంతైతే వెంటనే నమోదు చేయాలని సూచించారు. యుద్ధంలా పోరాడితేనే విజయం సాధ్యమవుతుందని కార్యకర్తలకు దిశానిర్దేశనం చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, రహ్మత్ నగర్ డివిజన్ ఇంచార్జీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పి. విష్ణువర్ధన్ రెడ్డి, కోరుకంటి చందర్, దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతతో పాటు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# దిగొస్తున్న అమెరికా..



రష్యా దేశాలను చైనాకు కోల్పోతున్నామని ట్రంప్ ఆ సమయంలో అన్నారు. చైనాలో జరిగిన సమ్మిట్ లో ముగ్గురు నేతలు కలిసి దిగిన ఫోటోను కూడా ట్రంప్ షేర్ చేశారు.అయితే, ట్రంప్ వ్యాఖ్యలను ప్రధాని మోదీ, భారత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదు. ఇదే సమయంలో జీఎస్టీ స్లాబ్స్ సైతం తగ్గిస్తున్నట్లు ప్రకటించడం అమెరికా బిగ్ షాకిచ్చినట్లు అయింది. దాంతో ట్రంప్ తన వైఖరిని మార్చుకున్నారు. ప్రధాని మోదీని "గొప్ప ప్రధాన మంత్రి" అని సంబోధించారు. తాము ఎల్లప్పుడూ స్నేహితులుగా ఉంటామని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ ట్రంప్ మనోభావాలను గౌరవిస్తున్నాం. ద్వైపాక్షిక సంబంధాలపై ట్రంప్ వ్యాఖ్యలను స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. గత వారం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ.. అమెరికా వస్తువులపై సున్నా శాతం సుంకాలు తగ్గించడానికి భారతదేశం ప్రతిపాదించిందని అన్నారు. అయితే, ఈ ప్రతిపాదన ఆలస్యమైందని, ఈ చర్యను చాలా సంవత్సరాల క్రితమే తీసుకోవాల్సిందన్నారు. భారతదేశ వాణిజ్య విధానాలను, రష్యాతో ఇంధన సంబంధాలను ట్రంప్ పలుమార్లు విమర్శించారు.నెలల తరబడి భారత్ మీద విషం చిమ్ముతున్న అమెరికా అధ్యక్షుడు భారత్ తో చర్చలకు తాము సిద్ధమని స్పష్టం చేశారు. భారత్, అమెరికా ప్రతినిధులు చర్చించి వాణిజ్య ఒప్పందం చేసుకుంటారని శుభవార్త చెప్పారు. అయితే రష్యా నుంచి ముడి చమురును భారత్ కొనసాగించడాన్ని అమెరికా జీర్ణించుకోవడం లేదు. అందుకే 25 శాతం అదనపు సుంకాలు భారత్ మీద విధించడం తెలిసిందే. భారత ప్రధాన ఆర్థిక సలహాదారు వి. అనంత నాగేశ్వరన్ ఇటీవల మాట్లాడుతూ.. ఈ సుంకాలు ఈ ఏడాది భారతదేశ జిడిపిలో 0.5 శాతం తగ్గించవచ్చని అన్నారు. యుఎస్ సెన్సస్ బ్యూరో డేటా ప్రకారం, 2024 లో అమెరికా-భారత్ మధ్య వాణిజ్యం విలువ 129 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అదే సమయంలో వాషింగ్టన్ 45.8 బిలియన్ డాలర్ల లోటును నమోదు చేసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధిస్తానని ఏప్రిల్ నెలలో ప్రకటించారు. మొదట టారిఫ్ ప్రకటించి తరువాత దాని మీద వెనక్కి తగ్గాడు. మూడు నెలలు విరామం ఇస్తున్నానని, అమెరికాతో ట్రేడ్ డీల్ చేసుకోవాలని పలు దేశాలకు సూచించారు. ఈ క్రమంలో ఆగస్టు 1 నుంచి భారత్ మీద పలు రంగాలపై 25 శాతం సుంకాలు విధించారు ట్రంప్. రష్యాతో ముడి చమురు కొనుగోలు ఆపని కారణంగా అదనంగా ఆగస్టు 27 నుంచి 25 శాతం టారిఫ్ విధించడంతో భారత్ మీద మొత్తం టారిఫ్ 50 శాతానికి చేరడంతో పలు రంగాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు


## భారత్, నేపాల్ సరిహద్దుల్లో ఉద్రిక్తత

భద్రతను కట్టుదిట్టం చేసింది.నేపాల్‌లో అశాంతి పెరిగిపోవడంతో ఆ ప్రభావం మన దేశంపై పడకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. సుమారు 1,751 కిలోమీటర్ల పొడవైన భారత్-నేపాల్ సరిహద్దు వెంబడి హై అలర్ట్ ప్రకటించింది. సరిహద్దు భద్రతా దళమైన సశస్త్ర సీమా బల్ (ఎస్ఎస్‌బీ)తో పాటు ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, సిక్కిం రాష్ట్రాల పోలీసులు గస్తీని ముమ్మరం చేశారు. "నేపాల్‌లో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరిహద్దులో అప్రమత్తత ప్రకటించాం. ఎస్ఎస్‌బీ బృందాలు పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నాయి" అని ఓ ఉన్నతాధికారి ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు.భద్రతా చర్యల్లో భాగంగా సరిహద్దుల్లో రాకపోకలపై కఠిన ఆంక్షలు విధించారు. ఉత్తర ప్రదేశ్‌లోని గౌరీఫాంటా సరిహద్దు వద్ద నేపాల్ పౌరులను భారత్‌లోకి అనుమతించడం లేదు. అదేవిధంగా, నేపాల్ కూడా భారత పౌరులను తమ దేశంలోకి రానివ్వడం లేదు. అయితే, తమ తమ దేశాలకు తిరిగి వెళ్లే పౌరులకు మాత్రం మినహాయింపు ఇస్తున్నారు. ఈ ఆంక్షల వల్ల పశ్చిమ బెంగాల్‌లోని పానీటంకీ వంటి ప్రాంతాల్లో వందలాది సరుకు రవాణా ట్రక్కులు నిలిచిపోయి వాణిజ్యం స్తంభించింది. భారత విదేశాంగ శాఖ మంగళవారం ఒక కీలక ప్రకటన విడుదల చేసింది. నేపాల్‌లో ఉన్న భారత పౌరులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించింది. ఇరు దేశాల మధ్య విమాన సర్వీసులను కూడా తాత్కాలికంగా నిలిపివేశారు.

**నేపాల్‌లో అసలేం జరిగింది?**

నిరుద్యోగం, రాజకీయ అస్థిరత, అవినీతి వంటి సమస్యలతో విసిగిపోయిన నేపాల్ యువత, ప్రభుత్వం సోషల్ మీడియాపై నిషేధం విధించడంతో ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చింది. ఈ నిరసనలు హింసాత్మకంగా మారి, జరిగిన ఘర్షణల్లో 19 మంది పౌరులు, ముగ్గురు పోలీసులు మరణించారు. ఆందోళనకారులు పార్లమెంట్ భవనంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలకు నిప్పు పెట్టారు. ప్రధాని ఓలీ రాజీనామా చేసినప్పటికీ శాంతించకపోవడంతో, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు బుధవారం సైన్యం రంగంలోకి దిగి దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించింది. దీంతో ఖాట్మండు సహా ప్రధాన నగరాలన్నీ నిర్మానుష్యంగా మారాయి.

## చిరంజీవి ముఖ్య అతిథిగా ఓజీ ప్రీ రిలీజ్ ఈవెంట్!



హైదరాబాద్, సెప్టెంబర్ 10 : పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటించిన 'ఓజీ' విడుదలకు రెండు వారాలు మాత్రమే సమయం ఉంది. సెప్టెంబర్ 25న ఈ సినిమా థియేటర్లలోకి రానున్న సంగతి తెలిసిందే. అంత కంటే ముందు ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. దానికి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా రానున్నట్లు సమాచారం.ఇప్పుడు పవన్ కళ్యాణ్ కేవలం కథానాయకుడు మాత్రమే కాదు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రి కూడా! ఒక వైపు డిప్యూటీ సీఎంగా తన బాధ్యతల నిర్వహిస్తూ... మరొక వైపు సినిమా పనులు పూర్తి చేస్తున్నారు. సినిమా ఈవెంట్స్ కూడా డిప్యూటీ సీఎం షెడ్యూల్ డిస్టర్బ్ కాకుండా ప్లాన్ చేస్తున్నారు. అందువల్ల ఏపీలో ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేసినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వం ఫెస్ట్ నిర్వహిస్తోంది. అందులో భాగంగా ప్రతి రోజూ సినిమాకు సంబంధించి ఒక కార్యక్రమం ఉండేలా ప్లాన్ చేశారు. ఈ నెల 20వ తేదీన... అంటే సెప్టెంబర్ 20న విజయవాడలో 'ఓజీ' ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఆ కార్యక్రమానికి చిరు వస్తారని టాక్. అది నిజమైతే అన్నదమ్ములను ఒక వేదికపై చూడటం మెగా అభిమానులకు కనువిందుగా ఉంటుందని చెప్పవచ్చు.ఇప్పుడు పవర్ స్టార్ ఫ్యాన్స్, అలాగే మెగా అభిమానులు అందరూ 'ఓజీ' ట్రైలర్ కోసం ఎదురు చూస్తున్నారు. సెప్టెంబర్ 25న తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో సినిమా విడుదల కానుంది. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్టైన్మెంట్స్ పతాకం మీద డీవీవీ దానయ్య, దాసరి కళ్యాణ్ నిర్మిస్తున్న చిత్రమిది. పవన్ కళ్యాణ్, ప్రియాంక అరుల్ మోహన్ జంటగా నటించిన ఈ సినిమాలో ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, జగపతి బాబు, అర్జున్ దాస్, హరీష్ ఉత్తమన్ ఇతర ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి తమన్ సంగీత దర్శకుడు.

# ఓట్ల చోరీపై పోరాటం ఉధృతం చేస్తాం



రాయ్‌బరేలీ: 'ఓటు చోర్, గద్దీ చోడ్' నినాదం దేశమంతటా వినిపిస్తోందని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఓట్ల చోరీ బాగోతాన్ని భిన్నరూపాల్లో బయటపెడతామని చెప్పారు. ఓట్ల దొంగలు పదవుల నుంచి దిగిపోవాలని ప్రజలు నినదిస్తున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ రెండు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీ పార్లమెంట్ నియోజక వర్గానికి చేరుకున్నారు. పార్టీ కార్యకర్తలతో సమావేశమ య్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఓట్ల చోరీ ముమ్మాటికీ నిజమని తేల్చిచెప్పారు. ప్రజల ఓట్లను దొంగలించి గద్దెనెక్కినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహారాష్ట్ర, కర్ణాటకలో జరిగిన ఓట్ల చోరీపై తమవద్ద స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని పునరుద్ఘాటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కోటి మందిని కొత్తగా ఓటర్లుగా చేర్పించి బీజేపీ గెలిచిందని ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, హరియాణా, మధ్యప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లోనూ భారీ ఎత్తున ఓట్ల దొంగతనం జరిగిందని మండిపడ్డారు. ఓట్ల చోరీపై పోరాటం మరింత ఉధృతం చేస్తామని స్పష్టంచేశారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తే రాజ్యాంగాన్ని, జాతీయ జెండాను కూడా కాపాడినట్లేనని రాహుల్ అన్నారు. దేశ సంపద ప్రజలందరికీ చెందుతుందని రాజ్యాంగం నిర్దేశిస్తున్నట్లు గుర్తుచేశారు. ఇదిలా ఉండగా, రాయ్‌బరేలీలో రాహుల్ గాంధీతోపాటు ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ ఫోటోలతో కూడిన పోస్టర్లు ఏర్పాటు చేశారు. 'భారతదేశం చివరి ఆశ కలియుగ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు' అంటూ వాటిపై నినాదాలు రాశారు.

# రోల్‌మోడల్‌గా రేవంత్

దినాలు కూడా ఇవే. అయినప్పటికీ ముఖ్యమంత్రి తన హోదాను ఇక్కడ ఉపయోగించలేదు. పైగా ఒక సామాన్య మనిషిలాగా రోడ్డు విస్తరణకు ఒప్పుకున్నారు. తన ఇంటి స్థలం పోతున్నప్పటికీ ఏమాత్రం వెనకడుగు వేయలేదు. అధికారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి పనులు జరిగేలా చేశారు. పనులకు సహకరించిన ముఖ్యమంత్రి కి కొండారెడ్డిపల్లి ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు." మా బాధను ముఖ్యమంత్రి అర్థం చేసుకున్నారు. అందువల్లే ఆయన ఇంటి స్థలం పోతున్నప్పటికీ పట్టించుకోలేదు. పైగా మా ప్రయోజనాల కోసం ఆయన త్యాగం చేశారు. ఆయన చూపించిన తెగువ ఎప్పటికీ మర్చిపోలేమని" కొండారెడ్డిపల్లి ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామం అయిన కొండారెడ్డిపల్లిలో రోడ్డు విస్తరణ కార్యక్రమంలో భాగంగా అధికారులు సీఎం ఇంటి కాంపౌండ్‌ను కూల్చారు.

# జూబ్లీ హిల్స్ టిక్కెట్ సునీతకే..

కేటీఆర్ అన్నారు. ఓటరు జాబితాలో పేరు లేకుంటే చేర్చాలని సూచించారు. పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవు కానీ మూసీ ప్రాజెక్టుకు డబ్బులు ఉన్నాయా అని విమర్శించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సత్తా చాటాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క మైనార్టీ మంత్రి లేరని కేటీఆర్ అన్నారు. జూబ్లీహిల్స్ నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని ఆకాంక్షించారు.మాగంటి సునీత మాట్లాడుతూ, గోపినాథ్‌లాగే తనకూ కార్యకర్తలు అండగా నిలవాలని కోరారు. గోపినాథ్ ఆశయాలను నెరవేర్చేందుకు అందరం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉందని మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికల్లో పార్టీని భారీ మెజార్టీతో గెలిపిద్దామని ఆయన అన్నారు

# మరో 3 రోజులు వానలే వానలు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 : ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. దీని ప్రభావంతో ఈ రోజు అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురవనున్నాయి. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఎల్లుండి నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేసింది. తీరం వెంబడి గంటకు 40 -60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి. ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని, మరింత అప్రమత్తంగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు.తూర్పు దిశలో ఈశాన్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతుంది. మరోవైపు దక్షిణ ఒడిస్సా సమీపంలోని ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రాంతంలో సగటు సముద్రమట్టం నుండి 4.5 కి.మీ ఎత్తులో చక్రవాక ఆవర్తనం కొనసాగుతుంది. ఈ రోజు తెలంగాణలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.రేపు ఆదిలాబాద్, కొమరం భీం, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక ఈ రోజు, రేపు తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ గంటకు 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులతో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

# కంటిలో నలుసులా రాజగోపాలరెడ్డి

ప్రశ్నిస్తున్నారాయన. స్థానిక రైతుల అభిప్రాయం తీసుకోలేదని, కనీసం దక్షిణ భాగం ఎమ్మెల్యేలతోనైనా ప్రభుత్వ పెద్దలు మాట్లాడారా అంటూ ఘాటుగా రియాక్ట్ అవుతున్నారు రాజగోపాల్‌రెడ్డి. వ్యవస్థను స్తంభింపజేస్తేనే అలైన్ మెంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం దిగి వస్తుందని, రైతులకు న్యాయం జరుగుతుందని అనడం ద్వారా తన రూట్ ఏంటో చెప్పకనే చెబుతున్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. ఆయన వ్యాఖ్యలు భూ బాధితుల్లో ఉత్సాహం నింపుతుండగాహస్తం పార్టీలో మాత్రం కొత్త పంచాయితీకి తెర లేస్తోందన్న అభిప్రాయం బలపడుతోంది. అధికార పార్టీలో ఉండికూడా రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా, భూ బాధితులకు మద్దతుగా రాజగోపాల్ రెడ్డి అండగా నిలబడటం ఒక ఎత్తైతే ఆయన తీసుకున్న స్టాండ్ ట్రిపుల్ ఆర్ దక్షిణ భాగంలో ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కొత్త తలనొప్పులు తెచ్చిపెట్టడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది రాజకీయవర్గాల్లో.ఇది ఒక్క మునుగోడు నియోజకవర్గంతోనే ఆగిపోదని అంటున్నారు అనేక చోట్ల అలైన్ మెంట్ లు మార్చాలని, పరిహారం పెంచాలనే డిమాండ్స్ ఉన్న క్రమంలో తాజాగా రాజగోపాల్ రెడ్డి దూకుడు ఇటు సొంత పార్టీకి ఇరకాటం కావడంతో పాటు అటు ప్రతిపక్షానికి అస్త్రం అవుతుందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది కాంగ్రెస్ వర్గాల్లో. పైగా%ా% ట్రిబులార్ భూ బాధితుల ప్రభుత్వాన్ని స్తంభింపచేయడానికి సిద్ధంగా ఉండాలి, ఎప్పుడు పిలుపునిచ్చినా వేల సంఖ్యలో తరలిరావాలంటూ ఆయన చేసిన కామెంట్స్ మరింత కాకరేపుతున్నాయి. భూ బాధితులతో రాజగోపాల్ రెడ్డి వరసగా మీటింగ్స్ పెడుతుండటంతో రాజు కంటే మొండోడు బలవంతుడన్న సామెతను గుర్తు చేసుకుంటున్నారు జిల్లా వాసులు. ఈ పరిస్థితుల్లో మునుగోడు ఎమ్మెల్యేని కాంగ్రెస్ పెద్దలు ఎలా డీల్ చేస్తారోనన్నది ఆసక్తికరంగా మారింది.

# హరీష్‌కు రాజకీయ మైలేజ్

వ్యాఖ్యలు రాజకీయంగా ఊహించని మలుపు తిప్పాయి. హరీష్ రావుపై ఆమె చేసిన ఆరోపణలు బూమరాంగ్ అయి, ఆయనకే అనుకూలంగా మారిన తీరు గమనించదగ్గది.హరీష్ రావు రాష్ట్రంలోనే కాకుండా, తన నియోజకవర్గంలోనూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే 'ట్రబుల్ షూటర్'గా స్థిరమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. పంట నష్టాలు, ఉద్యోగ సమస్యలు, ఆరోగ్య సమస్యలు ఏవైనా ఆయన ముందుండి పరిష్కరించే తీరు ప్రజల విశ్వాసాన్ని బలపరిచింది. అలాంటి నాయకుడిపై ఆరోపణలు వచ్చినా ప్రజలు వాటిని నమ్మలేకపోయారు. ఈ నమ్మకం ఇప్పుడు హరీష్‌కు అతి పెద్ద బలంగా మారింది.కవిత చేసిన ఆరోపణలు కొత్తవి కావు. ఇంతకుముందు కూడా ఇలాంటివే వినిపించాయి. అందువల్ల ప్రజల దృష్టిలో ఇవి కొత్త వెలుగులు చూపించలేదు. అసలైన ప్రజా సమస్యలతో సంబంధం లేకుండా వ్యక్తిగత కక్షతో చేసిన వ్యాఖ్యలుగా ప్రజలు భావించడం వల్ల, అవి ప్రభావం చూపలేదు.ప్రజలు హరీష్ రావుకు సానుభూతి చూపడం వలన కవితకే నష్టం కలిగింది. "హరీష్ రావును ఎందుకు టార్గెట్ చేస్తున్నారు?" అనే ప్రశ్న ప్రజల్లో బలంగా వినిపిస్తోంది. ఫలితంగా కవితపై నమ్మకం తగ్గిపోగా, ఆమె రాజకీయంగా రక్షణాత్మక స్థితిలోకి వెళ్లిపోయారు.కవిత వ్యాఖ్యల తర్వాత హరీష్ రావు మరింత ప్రజా మద్దతు పొందారు. ఆయన పట్ల ఇప్పటికే ఉన్న సానుకూల దృక్పథం మరింత బలపడింది. రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్టుగా, ఈ సానుభూతి భవిష్యత్తులో ఆయనకు మరింత రాజకీయ బలం చేకూర్చే అవకాశం ఉంది.కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రతికూల ఫలితాన్నే ఇచ్చాయి. హరీష్ రావు ఇమేజ్ దెబ్బతినకపోగా, ఆయనకు ప్రజల్లో మరింత ఆదరణ, సానుభూతి పెరిగింది. ఈ పరిణామం బీఆర్ఎస్‌లో అంతర్గత విభేదాలను స్పష్టంగా బయటపెట్టడమే కాకుండా, భవిష్యత్తు రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

# కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం




కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10-సీ లోని విజయ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ కమిటీ (ఎంపీ, ఎమ్మెల్యే కాలనీ) ఎన్నికలు మంగళవారం కాలనీలోని కల్చరల్ సెంటర్ హాల్ లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కొలన్ హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఘన విజయం సాధించింది. ఆయన ప్యానెల్ తరఫున పోటీ చేసిన 11 మందిలో 10 మంది విజయం సాధించారు. కొలన్ ప్యానెల్లో ఎస్సీ, ఎస్టీ క్యాటగిరీ లో నాగర్ కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి విజయం సాధించారు. మాజీ మంత్రి రెడ్యానాయక్పై ఆయన గెలుపొందారు. విమెన్ క్యాటగిరీ వి. సీతామాధురి, ఓపెన్ క్యాటగిరీ పి.గాయత్రీ లత, కే ముత్యంరెడ్డి, పి.ర వీంద్ర, వై.రంగారావు, ఎం.సురేందర్రెడ్డి, ఎన్.సూర్యప్రకాశరావు, ఏ.సందీప్రెడ్డి, కొలన్ హన్మంత్ రెడ్డి గెలుపొందారు. రంజిత్రెడ్డి ప్యానెల్ లో అనుపమరెడ్డి ఒక్కరే విజయం సాధించారు. ఇదిలా ఉండగా మొత్తం 304 ఓట్లకు గాను 227 ఓట్లు పోలయ్యాయి. రంజిత్ రెడ్డి ప్యానెల్, హన్మంత్ రెడ్డి ప్యానెల్ ఈ ఎన్నికల్లో పోటీ చేశాయి. మేనేజింగ్ కమిటీలో 11 మంది కార్యవర్గ సభ్యులకు గాను ఈ ఎన్ని కలు నిర్వహించారు. అనంతరం గెలుపొందిన వారంతా మరో సమావేశం ఏర్పాటు చేసుకుని చీఫ్ అడ్వైసర్ గా(నగర్ కర్నూల్ ఎంపీ) మల్లు రవి, అధ్యక్షులు గా కొలన్ హన్మంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్ సూర్య ప్రకాష్ రావు, జనరల్ సెక్రెటరీగా ఏ సందీప్ రెడ్డి, కోశాధికారిగా వి. సీతామాధురి మరియు కమిటీ మెంబర్లగా కె. ముత్యం రెడ్డి, పి. రవీంద్ర, ఏం. సురేందర్ రెడ్డి, పి. గాయత్రీలత, సి. అనుపమ రెడ్డి ఎన్నుకున్నారు . ఈ కార్యక్రమంలో సినీ, రాజకీయ పలువురు ప్రముఖులు ఓటు హక్కు వినియోగించుకున్నారు



## శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ షాపు నగర్ ఆధ్వర్యంలో ఘనంగా గణనాథుడి అన్నదాన కార్యక్రమం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజక షాపూరనగర్ మార్కెట్ లో 129 వ డివిజన్ షాపూర్ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు సందర్భంగా భక్తి శ్రదలతో పూజాలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు పదివేల మందికి అన్నదాన కార్యక్రమం కార్యక్రమం నిర్వహించుడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక నవరాత్రులు అనంతరం అన్నదానకార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, కూన రాఘవేంద్ర గౌడ్, మాజీ కార్పొరేటర్ బట్ట పాలకృష్ణ, వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిష్ట నియమాలతో భక్తి శ్రద్ధ లతో జరుపుకోవడం గణపయ్య ఆశీస్సులు తమకి వున్నాయి అని, ప్రతి సంవత్సరం ఇలా అన్నదానం చేయడం మా అదృష్టం అని తెలిపారు. తమకి ఎంతో సంతోషంగా ఉందని ఆ భగవంతున్ని ఆశీస్సులు ఎల్లవేళ అందరిపై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు రమేష్ మంజల్కర్ని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10( వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద ఆఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా రమేష్ మంజల్కర్ మాజీ ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు.. నూతనంగా ఎన్నికైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వడ్డెర సంక్షేమ సంఘానికి నిరంతరం పనిచేస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని కోరారు. వడ్డెర సంక్షేమ సంఘం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంజ శ్రీనివాస్, పెద్ద తిమ్మయ్య, డాన్ శీను, గోపాల్, హనుమయ్య పాటు వడ్డే సంఘం నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం
### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10( వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, మహిళలు మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు..



## సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలి
### బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు

హైదరాబాద్: సెప్టెంబర్ 10బీ(వాయిస్ టూ డే) 2014 వ సంవత్సరంలో కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశం అన్ని రంగాలలో అభివృద్ధిలో దూసుకుపోతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం బీజేపీ నగర కార్యాలయంలో నిర్వహించిన " సేవా పక్షం " సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 17 వ తేదీన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే స్వచ్ఛ భారత్, రక్తదాన శిబిరాలతో పాటు ఇతర అనేక సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని గౌతమ్ రావు కోరారు. అదేవిధంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లాలోని ప్రతి బూత్ నుండి జిల్లా స్థాయి వరకు సేవా కార్యక్రమాలను నిర్వహించాలని దీపక్ రెడ్డి పేర్కోన్నారు. ఈ సమావేశంలో మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, నేతలు కళ్యాణ్ నాయక్, బద్దం మహిపాల్ రెడ్డి, ప్రేమ్ సింగ్ రాథోడ్, కార్పోరేటర్ ఉమా రమేష్ యాదవ్, అజయ్, వెంకటస్వామి, ప్రేమ్, శ్రావణ్, సూర్య ప్రకాష్ సింగ్, శ్యామ్ రాజ్, పవన్, రమేష్ యాదవ్, రవీందర్, రజిని, భుజంగరావు, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ తదితరులు పాల్గోన్నారు.



## "కాంగ్రెస్ ప్రభుత్వానికి 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ విధ్వంసం" పట్టదా?"

హైదరాబాద్ :సెప్టెంబర్ 10బీ( వాయిస్ టూ డే): పర్యావరణ పరిరక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్నా, ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా, 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్' ఉత్పత్తుల నిషేధం విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ (ఈ పీ డీ సీ) అధ్యక్షుడు రంగయ్య తీవ్రంగా ఆరోపించారు. బుధవారం ఆయన నారాయణ గూడ లో విలేకరులతో మాట్లాడుతూ... "ఏళ్లుగా ప్లాస్టిక్ నిషేధం గురించి డిమాండ్ చేస్తున్నప్పటికీ, ప్రభుత్వ యంత్రాంగంలో ఎలాంటి చలనం కనిపించడం లేదు. ప్లాస్టిక్ ఉత్పత్తులు యథేచ్ఛగా మార్కెట్లోకి వస్తుండటంతో పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతోంది. ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రి ఈ సమస్యపై దృష్టి పెట్టకపోవడం ఆశ్చర్యంగా ఉంది" అని రంగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే నీటి వనరులు, మురుగునీటి కాల్వలు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయాయని, పర్యావరణ సమతుల్యత దెబ్బతిని ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నాయని ఆయన అన్నారు. " నేడు ప్రకృతికి తొలి శత్రువు ఈ సింగిల్ యూజ్ ప్లాస్టిక్" అని రంగయ్య పేర్కొన్నారు. ఈ ఉత్పత్తుల తయారీని అరికట్టడంలో సంబంధిత శాఖ మంత్రి పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్రంలో ప్లాస్టిక్ ఉత్పత్తులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నియంత్రణలో కొనసాగుతున్న ఈ ఉదాసీనత రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయని, పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రకటనలకే పరిమితం చేయడం ఆందోళన కలిగిస్తోందన్నారు.



## నూతన పెట్రోల్ బంక్ ప్రారంబోత్సవం
### పాల్గొన్న - తుంగతుర్తి రవి

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 10 ఘట్కేసర్ : పోచారం మున్సిపాలిటీ కాచివాని సింగారం లో నూతనంగా ప్రారంభించిన భారత్ పెట్రోలియం పెట్రోల్ బంక్ ను యజమాని సందీప్ ఆహ్వానం మేరకు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు %=ఎ% ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, అనంతరం రవి మాట్లాడుతూ, వినియోగ దారులకు నాణ్యమైన ఇందనం అందజేయాలనీ, వినియోగ దారులకు 24 గంటలు అందుబాటులో ఉంటూ, స్నేహపూర్వకంగా ఉండాలని అలాగే వారి వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని అన్నారు.ఈ కార్యక్రమం లో సత్య నారాయణ రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి,తిరుమలేష్, నరేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## BMC కార్పొరేషన్ పరిధిలో పార్కు ప్రారంభోత్సవం
### ముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 10 బోడుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక - ఒక మార్పు... అభివృద్ధికి మలుపు నినాదంతో పురపాలక శాఖ ఆదేశాల మేరకు,ఈ కార్యక్రమానికి ముగింపు సందర్భంగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మూడు పార్కులను ప్రారంభించారు.

ప్రారంభమైన పార్కులు,హేమనగర్ కాలనీ పార్క్ (వార్డ్-10) రాజశేఖర్ కాలనీ పార్క్ (వార్డ్-21) మనికంఠ నగర్ పార్క్ (వార్డ్-17)ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ పంకజ, కమిషనర్ శైలజ,హాజరై బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మరియు పలువురు మాజీ కార్పొరేటర్లతో కలిసి పార్కులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు మాట్లాడుతూ ఈ పార్కులు ప్రజల కోసం విశ్రాంతి, ఆరోగ్య పరిరక్షణ కోసం ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పురపాలక శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్యక్షులు,పార్టీ కార్యకర్తలు నగర ప్రముఖులు,కాలనీ అసోసియేషన్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## పీఎంసిలో అంగరంగ వైభవంగా గణేష్ శోభయాత్ర

వాయిస్ టుడే న్యూస్,సెప్టెంబర్ 10 మేడిపల్లి : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ కమలానగర్ కాలనీలో యువ చైతన్య ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమర్జనం సందర్భంగా నిర్వహించిన శోభయాత్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. డప్పు చప్పులు, మంగళ వాయిద్యాలతో, ఊరంతా ఉత్సాహంగా పాల్గొని కన్నుల పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై, లక్కీ డ్రాలో గెలుపొందిన వారికి స్వయంగా బహుమతులు అందజేశారు.68 కిలోల లడ్డూను రూ.1,10,000కి జక్క వెంకట్ రెడ్డి కైవసం చేసుకోగా,చిన్న లడ్డూను రూ.60,000కి పబ్బతి సాయిరాం సొంతం చేసుకున్నారు.శాలువాను రూ.20,000కి చిందం రామస్వామి తీసుకున్నారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, బోయిన్పల్లి దగడు సాయి, వెంకన్న గౌడ్, శ్యామల సాయిలు, నర్సింహా, ఆంజనేయులు, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శులు,యువత కమిటీ సభ్యులు, స్థానిక వాసులు వందల సంఖ్యలో పాల్గొన్నారు.



## మంద సంజీవరెడ్డి మనసున్న నాయకుడు

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 10 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఘట్కేసర్ మాజీ జెడ్పిటిసి మంద సంజీవ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఉత్సాహంగా జరిగాయి.ఈ సందర్భంగా మైనారిటి నాయకులు అబ్దుల్ అలీం, మొహమ్మద్ తాజుద్దీన్, అలీ, పాషా, ఖలీల్, వహీద్, అబ్దుల్ హమీద్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు మాట్లాడుతూ%ౌ%మంద సంజీవ రెడ్డి ఎప్పుడూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడే నాయకుడని బోడుప్పల్ మరియు పరిసర ప్రాంతాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి మరువ లేనిదన్నారు.



## కుత్బుల్లాపూర్ ప్రభుత్వ హైస్కూల్ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామం లో గల ప్రభుత్వ హైస్కూల్ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు అయినటువంటి వెంకటేశ్వరరావు విద్యారంగంలో చేసిన విశిష్ట సేవలు, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో చూపిన కృషికి గుర్తింపుగా వారిని ఘనంగా సన్మానించి,అదే సందర్భంలో కుత్బుల్లాపూర్ హైస్కూల్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి, పాఠశాలలోని మౌలిక సదుపాయాలను పరిశీలించిన బీజేపీ మెడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చేరుకుపల్లి భరత్ సింహా రెడ్డి.



## ఆత్మహత్యల నివారణ, అవగాహన కార్యక్రమం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని (సెప్టెంబరు 10) పురస్కరించుకుని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ లోని మానసిక శాస్త్ర (సైకాలజీ) విభాగం ఆత్మహత్యల నివారణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇందులో భాగంగా సంగీత ప్రదర్శనలు, మానసిక ఆరోగ్యం పట్ల సంఘీభావం, సామూహిక బాధ్యతను ప్రతిబింబించే ఆత్మహత్యల నివారణ కార్యక్రమాలు జరిగాయి. ఆత్మహత్యపై దృక్పథాన్ని మార్చడం అనే అంశంపై గోడ పత్రికల రూపకల్పన, నినాదాల తయారీ పోటీలను నిర్వహించారు. ఆత్మహత్యల నివారణపై డాక్టర్ కున్మున్ ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఈనెల 15వ తేదీ వరకు ఆత్మహత్యల నివారణ వారోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నారు.



## రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌ను కలిసిన నేతలు

నాచారం 10(వాయిస్ టుడే):రాజ్యసభ సభ్యులు ఎం అనిల్ కుమార్ యాదవ్ ను బుధవారం మాణికేశ్వర్ నగర్ కి చెందిన పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆలకుంట్ల లింగయ్య ఆధ్వర్యంలో అనిల్ కుమార్ యాదవ్ ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు తార్నాక డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## మూసాపేటలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న తూము వినయ్ కుమార్

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే) కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఓబీసీ వర్కింగ్ ఛైర్మన్ తూము వినయ్ కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐలమ్మ విగ్రహానికి పుష్పాంజలులు అర్పించి, ఆమె చేసిన పోరాట స్ఫూర్తిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “చాకలి ఐలమ్మ తెలంగాణలో దళిత, బహుజన సమాజానికి ధైర్యం ఇచ్చిన మహనీయురాలు. ఆమె పోరాటం వల్లే సమాజంలో స్వాభిమాన భావం పెరిగిందని, ఆమె చూపిన మార్గంలో నడిస్తేనే సమాజం అభ్యున్నతికి దారి తీస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు తూము ఎల్లా రావు, ఐఎన్‌టియూసీ జనరల్ సెక్రటరీ కుమార్, సకలీ సతీష్, బీఆర్ఎస్ నాయకుడు సప్పిడి శ్రీనివాస్ రావు, సీనియర్ లీడర్ లక్ష్మణ్, నోముల శంకరయ్య, నరేష్, నవీన్ ,శ్రీశైలం, బిక్షపతి, స్థానిక పెద్దలు, నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# మరాఠా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు వెళ్దాం..

**భావి తరాల కోసం కలిసి నడుద్దాం..**

**రాజ్యాధికారం వస్తేనే జాతి అభివృద్ధి..**

**స్థానిక ఎన్నికల్లో అన్ని పార్టీలు జనాభా ప్రకారం సీట్లు ఇవ్వాలి...**

**ముదిరాజుల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది..**

**మత్స్యకారుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ కృషి..**

**మన ఓట్లతో పాటు అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం..**

**డిమాండ్ల సాధనకు అన్ని సంఘాలతో జెఏసి : నీలం మధు ముదిరాజ్..**

**ఉమ్మడి కరీంనగర్‌లో టిఎంపిఎస్**

**బహిరంగ సభ...**

**వేలాదిగా హాజరైన జనం..**

**భారీ ర్యాలీతో నీలంకు ఘన స్వాగతం..**





వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అందరం కలిసి ముందుకు నడిస్తేనే భావితరాల అభివృద్ధి సాధ్యపడుతుందని మన జాతి యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయిలోకి రావాలంటే పార్టీలకతీతంగా ఏకమై అన్ని వర్గాలను కలుపుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాల్సిన అవసరం ఉందని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి (TMPS) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ ముదిరాజ్ జాతి హక్కుల సాధనకు TMPS పని చేస్తుందని అన్నారు, ఉద్యమాలకు పురిటిల్లైన కరీంనగర్‌లో TMPS వారు బహిరంగ సభ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రధానంగా ముదిరాజుల దీర్ఘ కాలిక డిమాండ్లైన బి సి డి నుంచి బీసీ ఏ లోకి మార్చే ప్రక్రియతో పాటు ముదిరాజ్ జాతి బిడ్డలను రాజకీయంగా చైతన్యం చేసే ప్రక్రియలో భాగంగా టిఎంపిఎస్ పనిచేయడం అభినందనీయమన్నారు. మన భావితరాలకు బంగారు భవిష్యత్తు అందించాలంటే మనమంతా ఏకమవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు. ముదిరాజ్ జాతి మనగడం కోసం మన హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంఘాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ఉద్యమించాలని కోరారు. అందుకు ప్రతి ముదిరాజ్ బిడ్డ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు మన జాతి బిడ్డలు రాజకీయంగా ఎదగకుండా కుట్రలు చేశారని ఆ కుట్రలను చేధించుకుని మనం రాజకీయంగా ఎదగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో మెజార్టీగా ఉన్న ముదిరాజులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా సర్పంచులు గా రాణించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికి పది నుంచి 15 మంది ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా మన జాతి బిడ్డలు పోటీ చేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలన్నారు. మన హక్కుల సాధన తో పాటు రాజకీయంగా మన జాతి బిడ్డలు రాణించాలంటే అన్ని సంఘాలు రాజకీయ జేఏసీగా ఏర్పడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు మేధావులు మిగిలిన సబ్బండ కులాల మద్దతు తీసుకుని అన్ని వర్గాలను కలుపుకొని రాజకీయంగా ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. మరాఠా ఉద్యమ స్ఫూర్తితో సౌత్ ఇండియాలోని మత్స్యకారులంతా ఏకమై ఉద్యమిస్తే మన జనాభాకు తగ్గట్లు రిజర్వేషన్ సాధించుకోవచ్చని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిసారి మన ముదిరాజుల అభ్యున్నతి కోసం కృషి చేయడమే కాకుండా మన బిడ్డలకు రాజకీయ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో మన ప్రధాన డిమాండ్ అయిన బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చే ప్రక్రియ ను ప్రారంభించేందుకు కృషి చేస్తానన్నారు. అందుకుగాను త్వరలో మన జాతి మేధావులు, వ్యాపారులు, సంఘాలతో కలిసి ముఖ్యమంత్రిని కలుద్దామని అన్నారు. అదేవిధంగా మత్స్యకారులకు పెన్షన్ అందించే విధంగా కృషి చేస్తానన్నారు. మత్స్యకారుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. మన జాతి బిడ్డలకు ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్నా ముందుండి అందించడానికి తను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో %ఐవీరా% రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, మత్స్య సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నరసయ్య,కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూనంచుల మహేందర్, కొలిపాక శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి ఉప్పర వేణి రంజిత్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాషబోయిన శేఖర్,కీసర సంపత్,జిల్లా మత్స్య సహకార సంఘాల చైర్మన్ పిట్టల రవీందర్, వైస్ చైర్మన్ కుమారస్వామి, సిరిసిల్ల అధ్యక్షులు చుక్కల రాము, సిద్దిపేట అధ్యక్షులు చెందు శ్రీనివాస్, టీఎంపీఎస్ ప్రధాన కార్యదర్శి జోగిని రవి, ఉపాధ్యక్షులు అట్టెం రమేష్, అశోక్, బోయిన దేవరాజు, కార్యదర్శి రవి, ప్రవీణ్, నరసింహులు, పండుగ స్వామి, వేలాదిగా పాల్గొన్న మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు..



## బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

**ఐలమ్మ ఆశయాల స్ఫూర్తితో రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ కులఘణన : నీలం మధు ముదిరాజ్**

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత, నిజాం రజాకార్ల అరాచకాలకు, నిరంకుశత్వానికి, బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో ఉన్న ఐలమ్మ కాంస్య విగ్రహం వద్ద పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు.బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి బందుకులు పట్టి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆమె స్ఫూర్తితో మనమంతా ముందడుగు వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తిని భావితరాలకు అందించాలన్న సంకల్పంతో రాష్ట్రంలోనే అతి పెద్ద కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ గ్రామంలో ప్రతిష్టించామని ఆయన గుర్తు చేశారు. ఆమె స్ఫూర్తితో సబ్బండ వర్గాల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ హక్కులు,ఉద్యోగ అవకాశాల కోసమే సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం రాష్ట్రంలో కులగణన చేసి బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించేందుకు గాను తెలంగాణ అసెంబ్లీలో రెండు బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదింపజేసింది అని అన్నారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి చాకలి వెంకటేష్, సత్తయ్య, బాబు, కిషోర్, రజక సోదరులు, మాజీ PACS చైర్మన్ నారాయణ రెడ్డి, ఆంజనేయులు, అశోక్, లింగం, లక్ష్మణ్, ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## రామాంతాపూర్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపిఆర్

**తెలంగాణ సాయుధ పోరాటంలో వీర వనితగా పేరుగాంచిన చాకలి ఐలమ్మ సేవలు తెలంగాణ ప్రజలు మరవరు: ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతిని పురస్కరించుకుని రామంతాపూర్ చిన్న చెరువు దోబీఘాట్ లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం బానిస సంకెళ్లనుండి విముక్తికోసం సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపించిన వీరత్వం తెగువ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక అని, తెలంగాణ పోరాటానికి ఐలమ్మ జీవితమే ఒక నిదర్శనం అని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.తెలంగాణ అస్తిత్వానికి పోరాట తత్వానికి నిదర్శనంగా చాకలి ఐలమ్మ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం అని వారి ఆశయ సాధనకు నిరంతరం కృషిచేస్తామని పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆగి రెడ్డీ గారు,తోఫిక్ గారు,సుధాకర్ రెడ్డి గారు,రఫిక్,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,జలీల్ పాష,గరిక సుధాకర్,కంది శ్రవణ్ రెడ్డి,భాస్కర్ గంగపుత్ర,సంధ్య రాణిగారు,దానయ్య, కృష్ణ, జిత్తు,మొగిలిలింగం, సత్యనారాయణ, అరుణ్ సాయి, విజయ్ కుమార్, శీను, భీమేష్, బిక్షపతి గడ్డం లక్ష్మారెడ్డి,ఉపేందర్ రెడ్డి,రాజి రెడ్డి, పూస సత్తాన్న,విజయ్, ముత్యాల బాబు, కె స్వామి, జి స్వామి,సందీప్, భాస్కర్,షకీల్, సుధాకర్,సతీష్ గౌడ్, శగ శ్రీధర్, పెంటయ్య రాజ మల్లు, చెంచులు, వెంకటేశ్వరరావు, మల్లేష్,సచిన్,బుల్లెట్ అశోక్, అశోక్, వినేష్,మేంగా శోభ,గాయత్రి,శ్రీలత పాల్గొన్నారు.

# వైద్యంలో రసాయన, జీవశాస్త్రాల పాత్రపై చర్చాగోష్ఠి

**ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ ప్రొఫెసర్ రెనే గ్రీ**

**సెమినార్‌ను ప్రారంభించిన ఐఐసీటీ పూర్వ డైరెక్టర్**



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : 'వైద్యానికి సంబంధించిన పదార్థాలు: రసాయన, జీవ శాస్త్రాల పాత్ర' అనే అంశంపై గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లో బుధవారం చర్చాగోష్ఠిని నిర్వహించారు. ప్రముఖ శాస్త్రవేత్తలు, విద్యావేత్తలను ఒకచోట చేర్చి, వైద్య శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో, సామాజిక సవాళ్లను పరిష్కరించడంలో రసాయన, జీవ శాస్త్రాల యొక్క పరివర్తన పాత్రను అన్వేషించడానికి వీలు కల్పించారు.

ఫ్రాన్స్ లోని రెన్నెస్ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, సీఎన్ఆర్ఎస్ రీసెర్చ్ డైరెక్టర్ ఎమిరిటస్ ప్రొఫెసర్ రెనే గ్రీ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 'పరిశోధనలో ఆవిష్కరణ యొక్క కీలక పాత్ర' అనే అంశంపై ప్రారంభోపన్యాసం చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలో కాకతాళీయంగా కలిసొచ్చిన అదృష్టం (సెరెండిపిటీ), ఉత్సుకత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, శాస్త్రీయ పరిశోధనకు ఫ్రాన్స్ లోని పరిశోధనావకాశాలను వివరించారు. బయోమెడికల్ పరిశోధన, మానవ ఆరోగ్య సంరక్షణలో దాని సామర్థ్యాన్ని నొక్కిచెప్పే సీఎల్ కే (CLK) కినేస్ ల నూతన, అత్యంత ఎంపిక చేసిన నిరోధకం అయిన డీబీ18 ఆవిష్కరణపై ప్రొఫెసర్ గ్రీ లోతైన అవగాహన కల్పించారు.

ఐఐసీటీ మాజీ డైరెక్టర్, గీతం విశిష్ట ప్రొఫెసర్ డాక్టర్ శ్రీవారి చంద్రశేఖర్ అతిథులను స్వాగతించగా, పై ల్యాబ్స్ కు చెందిన డాక్టర్ ప్రథమ మాట్లాడుతూ, పరిశోధకులతో చురుకుగా సంభాషించాలని, సైన్స్ ను కెరీర్ మార్గంగా ఎంపిక చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.

'కొత్త ఆహార అభివృద్ధి, కాలుష్య కారకాల పర్యవేక్షణ' అనే అంశంపై సీసీఎంబీలోని బయాలజీ శాస్త్రవేత్త డాక్టర్ లాబన్యామోయ్ కోల్ ప్రసంగించారు. 'సుస్థిర సమాజం కోసం స్టీరియో కెమిస్ట్రీ, సింథటిక్ పద్ధతుల అభివృద్ధి ప్రభావం' అనే అంశంపై హైదరాబాదు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎ.కె.సాహూ ఉపన్యసించారు. గీతం సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్. అనంత రామకృష్ణ తన దృక్పథాలను ఆన్ లైన్లో పంచుకున్నారు. గీతంలో నెలకొల్పిన అత్యాధునిక %వీఖ=ు×% ప్రయోగశాలలను అతిథులంతా సందర్శించి, అక్కడ పరిశోధనలు చేస్తున్న అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్లతో సంభాషించారు.

స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, ఫుడ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ నిహారిక పరిశోధనా సౌకర్యాల ప్రాముఖ్యతపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. కార్యక్రమ నిర్వాహకులు, సహ-నిర్వాహకులు ప్రొఫెసర్ రాంబాబు గుండ్ల, డాక్టర్ పూర్ణచంద్రరావు, డాక్టర్ శివకుమార్ ఇందులో అతిథులుగా పాల్గొన్న, దీనిని సద్వినియోగం చేసుకున్న వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రశంసా పత్రాల పంపిణీతో ముగిసిన ఈ సెమినార్ లో దాదాపు 150 మంది విద్యార్థులు, 20 మంది పరిశోధనా స్కాలర్లు పాల్గొని అత్యాధునిక శాస్త్రీయ పురోగతిపై లోతైన అవగాహనను ఏర్పరచుకున్నారు.

# బీసీలంతా ఏకతాటిపైకి రావాలి



**అయితగోని రాఘవేంద్ర గౌడ్**

**పోరాటాల ద్వారానే బీసీలకు రాజ్యాధికారం: ఎంపీ ఆర్.కృష్ణయ్య**

**దేశవ్యాప్తంగా బీసీల ఉద్యమం: బీసీయూఎఫ్ జాతీయ అధ్యక్షు పాలూరి రామకృష్ణయ్య**

**బీసీలంతా సంఘటితం కావాలి: పల్లె రవికుమార్**

**ఎల్బీనగర్ లో ఘనంగా బీసీ ఆత్మీయ సమ్మేళనం**

**అధిక సంఖ్యలో తరలివచ్చిన బీసీలు, మహిళలు**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: బీసీలంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యాధికారం సిద్ధించడం ఖాయమని బీసీ యునైటెడ్ ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అయితగోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎంఈ రెడ్డి గార్డెన్స్‌లో బీసీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, ఓయూ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు రాజారాంయాదవ్, టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షబ్బీర్ అలీ, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర నాయకులు పుటం పురుషోత్తమరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అయితగోని రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు పాలకులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను మోసం చేస్తూనే వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 60 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుతున్నా, పాలకులు వారి ప్రయత్నాలకు కళ్లెం వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాధికారం దిశగా బీసీ యునైటెడ్ ఫ్రంట్ అడుగులు వేస్తుందని, త్వరలోనే రాజ్యాధికారం సాధించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**బీసీల కోసం ఎనలేని పోరాటం చేస్తున్న బీసీయూఎఫ్: ఎంపీ ఆర్.కృష్ణయ్య**

బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై గతకొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కొనియాడారు. రాజ్యాధికారం సాధించాలంటే బీసీలంతా ఏకతాటి పైకి వచ్చి పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. పాలూరి రామకృష్ణయ్యకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీతో అత్యంత సన్నిహితం ఉందని, గతంలో బీసీలకు రావాల్సిన వాటాలపై ఆయన జాతీయ స్థాయిలో పోరాటం చేశారని గుర్తు చేశారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన అయితగోని రాఘవేంద్ర గౌడ్ యువకుడని, ఆయనకు పోరాటం చేసే ఓపిక, సత్తా ఉందని ప్రశంసించారు. వీరి ఆధ్వర్యంలో బీసీలకు రావాల్సిన వాటా సాధించుకోవడంతో పాటు రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలని ఆయన సూచించారు. బీసీలకు రాజ్యాధికారం కోసం జరిగే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు.

**బీసీయూఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో పోరాటాలు: పాలూరి రామకృష్ణయ్య**

బీసీ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఇప్పటికే అనేక పోరాటాలు చేయడం జరిగిందని బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య అన్నారు. బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రాఘవేందర్ గౌడ్ కు అప్పజెప్పడం జరిగిందని, ఆయన యువకుడు, సమాజం పట్ల మంచి స్పృహ కలిగిన వ్యక్తి అని ప్రశంసించారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చేవరకు తమ పోరాటాలు ఆగవని అన్నారు.

**వీరనారి ఐలమ్మకు ఘన నివాళులు**

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న ఆమె విగ్రహానికి బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు పాలూరి రామకృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు అయితగోని రాఘవేంద్ర గౌడ్ బీసీ నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎల్బీనగర్ రింగ్రోడ్ నుండి సహారా రోడ్‌లో ఉన్న ఎన్ని రెడ్డి గార్డెన్స్ సభా ప్రాంగణం వరకు కార్లు బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అతిథులను శాలు వాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ కోశాధికారి పాలూరి లక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు వాసు కె.యాదవ్, కోశాధికారి డాక్టర్ కాసోజు విద్యారాణి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాపార్తి కుమార్‌గార్కే, తెలంగాణ వనరుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోర శ్యాంసుందర్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు బొంగు వెంకటేష్ గౌడ్, వేముల కొండల గౌడ్ బైరు శేఖర్ గౌడ్, బడేటి సత్యనారాయణ, అంజయ్య గౌడ్, చంద్రపాల్, వెంకటేష్ గౌడ్, అధిక సంఖ్యలో మహిళలు, బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి: రాజ్ కుమార్ రెడ్డి

**ఎల్బీనగర్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు**

ఎల్బీనగర్, వాయిస్ టుడే: తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం ఎల్బీనగర్ చౌరస్తాలో ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక కులస్తులతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటాన్ని ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. మహనీయుల ఆశయ సాధనకు అందరూ కంకణబద్ధులై ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రం, మోహన్, రాము, శివ, రజక కులస్తులు పాల్గొన్నారు.



## చాకలి ఐలమ్మ వర్ధంతి.. నివాళులర్పించిన రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): చందానగర్ డివిజన్ పరిధిలోని శివాజీ నగర్ లో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట యోధురాలని, బహుజన వర్గాల స్ఫూర్తి ప్రదాత, మహిళా చైతన్యానికి ప్రతీక అని కొనియాడుతూ,స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్, రవి యాదవ్, గోపాల్ యాదవ్, రాములు, పర్శ రాములు, ప్రతాప్, భీమేష్, హనుమంతు, తెలంగాణ ఈశ్వర రజక సంక్షేమ సంఘం (చందానగర్ శివాజీ నగర్) సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్తత

**వీసీ ఏకపక్ష నిర్ణయాలకు నిరసనగా విద్యార్థుల ధర్నా**




శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): గచ్చిబౌలి లోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొన్నది. గత కొంతకాలంగా అడ్మినిస్ట్రేషన్ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలను విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీంతో బుధవారం అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట విద్యార్థులు నిరసనకు దిగారు. ఇటీవల స్టూడెంట్స్ యూనియన్స్ 2024-25 సంవత్సరానికి ఎన్నికైన కమిటీలను రద్దు చేస్తున్నట్లు వీసీ ప్రకటించడం పట్ల విద్యార్థి సంఘాలు ఆందోళన బాటపట్టాయి. వీసీ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ విద్యార్థులతో ఆటలాడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికైన కమిటీలను డిజాల్వ్ చేసి కొత్త ఎలక్షన్ కమిషన్‌ను నియమించడం అన్యాయమని అందుకు హెచ్‌సీయూ అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించాలని, పాత కమిటీలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదుట వీసీకి వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు. స్టూడెంట్స్ యూనియన్ సభ్యులు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌ను కలవడానికి ప్రయత్నం చేస్తారని తెలిసి ముందే విద్యార్థులను లోపటికి రానీయకుండా అన్ని గేట్లను మూసివేసి దానికి తాళాలు వేశారు. దీంతో అన్ని గేట్ల వద్ద విద్యార్థి సంఘాల నాయకులు మోహరించడంతో హెచ్ సీయూలో మరోసారి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.



## నిజాం నవాబుల నిరంకుశ పాలన మీద కత్తి ఎత్తిన మొదటి మహిళ ఐలమ్మ త్యాగని రతికి ఘన నివాళి

**కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మూసాపేట్ లోని ఆమె విగ్రహానికి రమేష్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నిజాం నవాబుల నిరంకుశ పాలన మీద ఝాన్సీ లక్ష్మీబాయిలా కత్తి ఎత్తిన మొదటి మహిళ ఐలమ్మ అన్నారు. బీసీలకు రైతులకు ఆమె అండగా నిలబడ్డారన్నారు. ఐలమ్మ వర్ధంతిని స్వయంగా ప్రభుత్వమే నిర్వహించడం అభినందించదగ్గ విషయమని ఆమె పేరు మీద యూనివర్సిటీ ఏర్పాటు చేయడం ఆమెకు మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, ఏ ఏం సి చైర్మన్ పుష్ప రెడ్డి, ధోబి ఘాట్ ప్రెసిడెంట్ యాదగిరి, మూసపేట్ డివిజన్ ప్రెసిడెంట్ సతీష్ గౌడ్, చన్నుపాశ, నయీమ్, ప్రకాష్ ముదిరాజ్, నరసింహ యాదవ్ , సచిన్, రఘుపతి, కొండల్ పాల్గొన్నారు.



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అమెరికా పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని పుట్టినగడ్డకు విచ్చేసిన సందర్భంగా బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల శాఖ అధ్యక్షుడు కోడి అమరేందర్, మాజీ సర్పంచ్ కోడి గంగన్నలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.



## ఎంపీ వద్దిరాజు మాజీ మంత్రి గంగుల కలిసి కేటీఆర్‌తో సమావేశం

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్ తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో సమావేశమయ్యారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో బుధవారం తమిళనాడుకు చెందిన మాజీ ఎమ్మెల్యే సీహెచ్.శేఖర్,ఆయన సతీమణి మయూరిని ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి కమలాకర్ లు పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ కు పరిచయం చేయించారు. ఈ సందర్భంగా వారు కేటీఆర్ కు పుష్పగుచ్ఛం అందజేశారు.



## తెలంగాణ భవన్ కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో ఎంపీ వద్దిరాజు

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్ కార్యకర్తల సమావేశం తెలంగాణ భవన్ లో బుధవారం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సమావేశానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి గంగుల కమలాకర్, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు,ఎల్.రమణ,ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్,పీ.విష్ణువర్ధన్ రెడ్డి,దివంగత శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ సతీమణి సునీత తదితర ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్గీయ గోపీనాథ్ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ సభికులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు.



## కాలనీవాసులను అభినందించిన ఈటల

కంటోన్మెంట్ సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే ప్రతినిధి): మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ బుధవారం నాడు కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని కార్తీక్ ఎంక్లేవ్ వాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఈటల దృష్టికి తీసుకువెళ్లారు అనంతరం వారు ఈటెలను ఘనంగా సన్మానించి కాలనీలో సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్న పార్కును ఈటలకు చూపించారు. ఈ సందర్భంగా కాలనీవాసులను అభినందించారు అనంతరం నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా మాట్లాడుతూ కాలనీలో రోడ్లు మంచినీటి సమస్య కొంతవరకు తీర్చడం జరిగిందని ప్రస్తుతం డ్రైనేజీ సమస్య మరికొన్ని సమస్యలు ఉన్నాయని వాటిని కూడా పరిష్కరించాలని ఎంపీ ఈటల రాజేందర్ ను కోరారు ఈ సందర్భంగా ఈటెల మాట్లాడుతూ. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని,, నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ ద్వారానే త్వరలో పనులు ప్రారంభిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి వార్డ్ అధ్యక్షులు ప్రతీక్ జైన్, బిజెపి మహంకాళి జిల్లా స్పోక్స్ పర్సన్ బి ఎన్ శ్రీనివాస్ మరియు స్థానిక బిజెపి నాయకులు కాలనీవాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బూరుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల బూరుగుపల్లి గ్రామంలో సుంకరి అనుసుయా గోపాల్ ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా గృహ ప్రవేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య గారికి ఆ ఇంటి ఆడపడుచులు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు.ఆ తర్వాత నూతన గృహంలో ప్రత్యేక పూజలు చేసి వంటింట్లో పాలు పొంగించారు ఆ తర్వాత బీర్ల ఐలయ్య గారు ఇచ్చిన మాట ప్రకారం వారికి పట్టుబట్టలు పెట్టి యాటపోతును అందజేశారు.



## వర్టూరు గ్రామంలో మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం వర్టూరు గ్రామంలో మంగళవారం రోజు రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టి బుధవారం రోజు ఉదయాన్నే లేచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గ్రామంలో పర్యటించారు. పచ్చటి పొలాల్లో నడుస్తూ బావిబోరు వద్ద స్నానం చేశారు.అనంతరం గ్రామంలోని దళిత వాడాలో సుమారు25 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసి వారి ఇళ్లకు ముగ్గులుపోసి భూమి పూజ చేశారు.



## వీరనారి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలి

తొర్రూరు, సెప్టెంబర్ 10 వాయిస్ టుడే : భూస్వామ్య వ్యవస్థపై తిరుగుబాటు చేసిన వీరనారి చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోవాలని తొర్రూరు మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు వీరనారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆ నాటి పరిస్థితుల్లో దేశ్ముఖ్ ను ఎదిరించి భూమి నాది, పండించిన పంట నాది అని పోరాడిన వీరనారి ఐలమ్మ అని తెలిపారు. కౌలుకు తీసుకొని పంట సాగు చేసిన సమయంలో దేశ్ముఖ్, జాగిర్దారులను ఎదురించి ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు.తెలంగాణ బహుజన చైతన్యానికి,మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు.సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాటపటిమ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కంచర్ల వెంకట చారి,మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పింగిలి ఉష, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫైండ్ల సోమయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, భాస్కర్ రెడ్డి,అలువాల సోమయ్య, వెంకన్న యాదవ్, ముద్దసాని సురేష్,గూడెల్లి రామచంద్రయ్య, వెలుగు మల్లేశ్వరి, హేమంత్ నాయక్, రమేష్ నాయక్, కె.అనిత,మంగళపల్లి యాకయ్య, జలగం వెంకన్న, సట్ల చంటి, యశోద, సుమలత, సునీత, కుంభం మహేష్,వినోద, రాజు,తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

**ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు కుమారస్వామి**

తొర్రూరు, సెప్టెంబర్ 10 వాయిస్ టుడే : వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ పాత్ర రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి పిలుపునిచ్చారు. బుధవారం డివిజన్ కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమ నేత స్వతంత్ర సమరయోధుడు వీర తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధుడు ఎంసిపిఐ (యు) పార్టీ వ్యవస్థాపకులు అమరజీవీ కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శత జయంతి సందర్భంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12న రాష్ట్ర సదస్సును డివిజన్ కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ రాష్ట్ర సదస్సుకు వివిధ వామపక్ష కమ్యూనిస్టు నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు మంద రవి, గుగులోత్ అరుణ్ నాయక్, శంకరాచారి, వెంకన్న, భూక్య బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ




తొర్రూరు, సెప్టెంబర్ 10 వాయిస్ టుడే : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్, టిఆర్ వివిఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్యలు అన్నారు. బుధవారం తొర్రూరు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. తొర్రూరు మండల రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు నిమ్మల సోమయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిదులుగా, చేతి వృతి దారుల సంఘం జిల్లా కన్వీనర్ బొల్లం అశోక్ , టిఆర్ వివిఎస్ జిల్లా కార్యదర్శి పున్నం సారయ్యలు పాల్గొన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో శాఖల ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం ముఖ్య అతిథులుగా పాల్గొన్న అశోక్ సారయ్య లో మాట్లాడుతూ,..తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ఓ అగ్రగామి యోధురాలు,ఆమె జీవితం విప్లవ కాంతితో నిండిపోయిందని వారు అన్నారు. 1919లో వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురంలో జన్మించిన ఐలమ్మ, వ్యవసాయం చేస్తూనే దొరల పెత్తనానికి వ్యతిరేకంగా గళమెత్తారని గుర్తు చేశారు.ఈ భూమి నాది,పంట నాది,దొర ఎవడు తీసుకెళ్లడానికి..? అని దొరలకు ఎదురు తిరిగి రైతాంగానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత ఐలమ్మ అని వారు కొనియాడారు. ఐలమ్మ ఇల్లు పాలకుర్తిలో ఉద్యమ కార్యకలాపాలకు కేంద్రంగా మారిందన్నారు.భర్త, కుమారులు జైలు పాలైనా వెనక్కి తగ్గకుండా కుటుంబాన్ని మొత్తం ఉద్యమానికి అంకితం చేసిన మహనీయురాలు అని అన్నారు. 1985 సెప్టెంబర్ 10న ఆమె మరణించినా పోరాట స్ఫూర్తి, ఆత్మస్థైర్యం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ అధ్యక్షుడు చింతల మధు, మండల కార్యదర్శి పొడగంటి శేఖర్,పట్టణ కార్యదర్శి చింతల రాజు,పట్టణ ఉపాధ్యక్షుడు ఓరుగంటి ప్రవీణ్,జిల్లా నాయకులు ఓరుగంటి సైదులు,రాపోలు సుదర్శనం,మచ్చ యాకయ్య,మండల నాయకులు మడిపెద్ది కార్తీక్,ప్రవీణ్,మచ్చ దేవేందర్, ఓరుగంటి సాగర్,శ్రీను,కృష్ణ, నాగరాజు,సుధాకర్,ప్రజా సంఘాల నాయకులు,పూర్ణ చందర్,ఉపేందర్, బందు నారాయణ, వెంకటాచారి,కొమ్మరబోయిన యాకయ్య, దొమ్మటి సోమయ్య, దోనక దర్గయ్య, జమ్మల శ్రీను, చిల్లా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి



వేములవాడ, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా వేములవాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన ధిరవనీత,తెలంగాణ సాయుధపోరాటంలో రజాకారుల దోపిడిని ఎదిరించి రోకలి బండను ఎత్తి ఎదిరించి, ఒక్కచెత్తో కొడవలి పట్టి మావోయిస్టుల సిద్ధాంతాన్ని నమ్మిన అలుపెరగని ధైర్యశాలిని, మహిళ ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ ప్రజల కోసం భూస్వాములను ఎదిరించి మహిళ ఐనా వెనకడుగు వేయకుండా తన తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ ఆనీ కొనియాడారు. నేటి ప్రజాస్వామ్యంలో ఎక్కడైతే అణిచివేతికు నియంతృత్వానికి గురైతే చాకలి ఐలమ్మ చూపిన ధైర్యమే స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ సినియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, నిమ్మశెట్టి విజయ్,మాజీ సెస్ డైరెక్టర్ రామతిర్ధపు రాజు ఆన్నారు.

రూరల్ మండల అధ్యక్షులు గోస్కుల రవి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మాజీ కౌన్సిలర్లు నరాల శేఖర్,మారం కుమార్, నీలం శేఖర్, జోగిని శంకర్, సిరిగిరి చందు, గోలి మహేష్, మాజీ సర్పంచ్ మ్యకల్ శ్రీనివాస్, కృపాల్,మంతె సందీప్,పర్వేజ్, అంజత్ పాషా, అంజయ్య, షాహిద్, దేవరాజు,అరుణ్, పోతు అనిల్,సయ్యద్ బాబా,పులి రవి, రాధా కిషన్,ప్రేమ్ చారీ,రాకేష్,మధు,కలీల్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) వైద్య చికిత్స నిమిత్తం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా 35 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో అందజేశారు. బోయినిపల్లి మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఎదురుగట్ల నాగరాజు ఉపాధి కోసం గల్ఫ్ వెళ్లగా, అక్కడ బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం రావడంతో స్వదేశానికి తీసుకువచ్చారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని, ఆయన వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం చేయాల్సిందిగా ఆయన భార్య లావణ్య జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ను వేడుకుంది. స్పందించిన జిల్లా కలెక్టర్ వైద్య చికిత్స నిమిత్తం 35 వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును నాగరాజు భార్య లావణ్య కు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అందజేశారు. తన భర్త వైద్య చికిత్స కోసం ఆర్థిక సహాయం అందించిన జిల్లా కలెక్టర్ కు లావణ్య కృతజ్ఞతలు తెలిపింది.

## మూల వాగు మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభం

**– హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

**– ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో పనులు ప్రారంభం**




వేములవాడ, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) వేములవాడ పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్దగల మూలవాగు పై మూడవ బ్రిడ్జి పనులు ప్రారంభమయ్యాయి. బ్రిడ్జి నిర్మాణంలో భాగంగా మొదటగా పిల్లర్ల వద్ద జెసిబి లతో భూమిని చదును చేసే ప్రక్రియ కొనసాగుతుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలతో పనులు ప్రారంభం కావడం పట్ల పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పిస్తున్న జిల్లా షీ టీమ్ బృందం

**ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించండి**

**– జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ భరోసా ఇచ్చారు.జిల్లాలో షీ టీమ్ బృందం కళాశాలలో, పాఠశాలల్లో, విద్యార్థినిలకు గుడ్ టచ్-బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో, షీ టీమ్స్,మహిళ చట్టలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుంది. మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న వారిని గుర్తించి వారియెక్క తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలు అభద్రత బావనికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం కి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని, జిల్లాలో మహిళల, విద్యార్థినిల రక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతోందని ప్రధానంగా మహిళలు, విద్యార్థినిలు అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని,మీ వ్యక్తిగత సమాచారాన్ని వారితో పంచుకోవద్దని,ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో పరిచమయమ్యే వ్యక్తులతో మరింత అప్రమత్తం వుండాలని సూచించారు.మహిళలు తాము పనిచేసే ప్రదేశాల్లోగాని,మరేక్కడ్కైన ల్కెంగిక వేధింపులకు గురౌవుతున్న,ర్యాగింగ్ లాంటి వేధింపులకు గురౌవుతున్న మహిళలు,విధ్యార్థునులు,బాలికలు మౌనంగా ఉండకుండా, ధ్కెర్యంగా పిర్యాదు చేయాలని సూచించారు.ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యా సంస్థలల్లోఎవరైనా వేధించిన,రోడ్డుపై వెళ్లేటప్పుడు,పని చేసే ప్రదేశాల్లో అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనేజిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం

**ముఖ్య అతిథిగా పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్**



జమ్మికుంట సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): తెలంగాణ తల్లి వీరనారి, ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధే ద్యేయంగా వేట్టిచాకిరి విముక్తిని పారద్రోలి, భూమి కోసం ,భుక్తి కోసం పోరాడిన వీరవనిత, రజక జాతి ఆణిముత్యం తల్లి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించకోని జమ్మికుంట రజక సంఘం ఆధ్వర్యంలో అశ్రు నయనాలతో నివాళ్ళు అర్పించడం నిర్వహించడం జరిగింది. ఈ కార్యమానికి ముఖ్య అతిథిగా జమ్మికుంట పట్టణ సి ఐ రామకృష్ణ గౌడ్ తో పాటు జమ్మికుంట రజక సంఘం అధ్యక్షుడు వరంగంటి సదానందం, ధర్మల శంకర్, కైలాసకోటి సమ్మయ్య, వైస్ ప్రెసిడెంట్ వరంగంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి రాము, పశుపునుటి మల్లికార్జున్, బూరుగుపల్లి నాగరాజు, ఓజ్జ శ్రీనివాస్, శ్రీకాంత్, సంపత్, ఎస్ శ్రీనివాస్, మహేందర్, భద్రయ్య, కె భద్రయ్య, మధుకర్, సాగర్ కుమార్, రాకేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్



జమ్మికుంట సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): జమ్మికుంట లోని ఇందిరా నగర్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి 40 వ వర్ధంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వరంగల్ జిల్లా రాయపర్తి మండలం క్రిష్ణాపురం గ్రామంలో జన్మించినటువంటి చాకలి ఐలమ్మ బాల్యవివాహం చేసుకునీ రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి పోరాడారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత అని, ఆమె నడిచినటువంటి బాటలోనే ఆమె ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, సలీం, అశోక్, వెంకటేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతి కేసులో కేంద్ర ప్రభుత్వం సిబిఐ విచారణ జరిపి కేసీఆర్‌ను తీహార్ జైలుకు పంపాలి

## కెసిఆర్ కుటుంబం పై తీవ్రంగా మండిపడ్డ కాంగ్రెస్ నేత గజ్జలకాంతం




కరీంనగర్,సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రం కోసం ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారు రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయి అని యువకులు ఉద్యమాలు చేశారు. ఉద్యోగ సంఘాలు తమ ఉపాధిని త్యాగం చేసి పోరాటం చేశారు.4కోట్ల ప్రజలు ఉద్యమం చేస్తే శ్రీకాంత్ చారి ఇలాంటి ఎంతోమంది నిరుద్యోగ యువత బలిదానం చేసుకుంటే చలించి పోయిన సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు.కెసిఆర్ సీఎం అయిన తరువాత వాళ్ళ ఇంట్లో 4 ఉద్యోగాలు వచ్చాయి.కేటీఆర్, హరీష్ రావు మంత్రులు అయ్యారు, సంతోష్ రావు ఎంపీ అయ్యారు ఎంత, కవిత ఎమ్మెల్సీ అయ్యింది.విద్యార్థులకు ఉద్యోగాలు రాలేదు.ఈ నలుగురి ఉద్యోగాల తరువాత తెలంగాణ 8లక్షల కోట్ల అప్పుల పాలు అయ్యింది.కాళేశ్వరం ప్రాజెక్టు కడితే కోటి 40 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయని కేసీఆర్ చెప్పినారు, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి రక్తం దార పోసి కర్త, కర్మ,ఇంజనీరు అన్ని నేనే అయి కట్టినానని కేసీఆర్ చెప్పిన మాటలు గుర్తు చేస్తున్నాము. 1,50,000 కోట్లు కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ఖర్చయిందని చెప్పారు. కానీ 35 వేల కోట్లు వాస్తవ ఖర్చు అయితే లక్ష 15 వేల కోట్లు దోచుకున్నారు.ఈ వ్యవహారంపై జస్టిస్ గోష్ కమిషన్ చేసిన విచారణ అనంతరం నివేదికలో వాస్తవాలు ప్రజలకు తెలిసాయి.జస్టిస్ గోష్ కమిషన్ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు అందజేయడం జరిగింది .గోష్ కమిషన్ ఆనాడు ఇరిగేషన్ మంత్రిగా పనిచేసిన హరీష్ రావును విచారిస్తే ఇందులో లక్ష 15 వేల కోట్లు అవినీతి జరిగింది కానీ ఇందులో నాకు ఎలాంటి సంబంధం లేదు అని స్పష్టం చేశారు దీన్ని లిఖితపూర్వకంగా రాసిచ్చారు. కాళేశ్వరం నిర్మాణం బాధ్యత మొత్తం కెసిఆర్ తీసుకున్నారని హరీష్ రావు స్పష్టం చేశారు.ఈ పూర్తి ఎపిసోడ్ ను మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి సిబిఐ విచారణ కోరుతూ అందజేయడం జరిగింది,ఈ నివేదిక ప్రకారం అవినీతి జరిగిందని తేలితే కేసీఆర్ ను తీహార్ జైలు కు పంపాలని దీనిపై పూర్తి విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేదికను అందజేశారు, ఇందులో ఎక్కడ కక్షపూరితంగా వ్యవహరించలేదు.ఈ విషయంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కేంద్ర రక్షణ మంత్రి అమిత్ షా, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిబిఐ విచారణ జరిపించి కేసీఆర్ ను జైలుకు పంపాలి.కెసిఆర్ ఎంత అవినీతికి పాల్పడ్డారో కమిషన్ స్పష్టంగా వివరించింది .లక్ష 15 వేల కోట్ల రూపాయలు తెలంగాణ ప్రజల కష్టార్జితం, స్వయంగా కేసీఆర్ కూతురు కవిత కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి జరిగింది వాస్తవమే కానీ ఆ అవినీతిని చేసింది మాత్రం నాడు ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీష్ రావు మాత్రమే అని తేల్చి చెప్పారు . కాళేశ్వరం ప్రాజెక్టులో ఇసుక వ్యాపారం చేయడంతో పాటు ఇసుక మాఫియా నడిపించింది సంతోష్ రావు అందులో వేల కోట్లు దోచుకున్నారని కవిత చెప్పిన మాట వాస్తవం అని అందరికీ తెలుసు.హరితహారం పేరుతో సంతోష్ రావు వేలకోట్ల అవినీతికి పాల్పడ్డారని ఇటీవల కవిత బహిరంగంగా చెప్పారు. కెసిఆర్ కూతురు కవిత స్వయంగా కాళేశ్వరంలో జరిగిందని చెప్తుంటే కేటీఆర్ సిగ్గు లేకుండా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఎలా జరిగిందో కేంద్ర, రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులకు, నిపుణులకు, ఇందులో పనిచేసిన ప్రతి ఒక్కరికి తెలుసు .కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి జరిగిన ఖర్చెంత,ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వగలిగారు. దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సాగునీటి ప్రాజెక్టులను కట్టింది కాంగ్రెస్ పార్టీ. జవహర్లాల్ నెహ్రూ, రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ, మన్మోహన్ సింగ్ వరకు కూడా ఈ దేశంలో నీటి ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే.కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి 1,50,000 కోట్ల రూపాయలు ఖర్చు చూపెడితే లక్ష 35 వేల కోట్లు అవినీతికి పాల్పడి కేసీఆర్ దోచుకున్నారు.తెలివి లేకుండా కేటీఆర్ మాట్లాడవద్దు అమెరికాలో చదివి వచ్చిన నీకు ఉన్న జ్ఞానం ఇంతేనా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం 35 వేల కోట్లు ఖర్చు అయితే లక్ష 50,000 కోట్లు మీరు దోచుకున్నారు కదా వాటి సంగతి ఏంటో తెలంగాణ ప్రజలకు చెప్పాలి ప్రాజెక్టు నిర్మాణం వల్ల జరిగిన ప్రయోజనం ఏమిటో వాస్తవాలు ప్రజలకు చెప్పాలి.జస్టిస్ గోష్ కమిషన్ నివేదిక ప్రకారం కాళేశ్వరం నిర్మాణంలో అవినీతి జరిగిందని తేలింది అని స్వయంగా కేసీఆర్ కూతురు కవిత స్పష్టంగా చెప్పింది ఇంతా జరుగుతున్నా కేటీఆర్ సిగ్గు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడు. ఈ ఫార్ములా కేసులో అవినీతికి పాల్పడి అడ్డంగా దొరికిన కేటీఆర్ ఇప్పుడు దానిపై లొట్ట పీసు కేసు అంటూ పిచ్చి వ్యాఖ్యలు చేస్తున్నాడు.ఈ ఫార్ములా కేసు లొట్ట పీసు కేసా లేక మరేదైనా అనేది త్వరలో తెలుస్తుంది విచారణ జరుగే వరకు కేటీఆర్ తొందర పడవద్దు. సిరిసిల్లలో నేరెళ్ల సంఘటన ఎలా జరిగిందో కవిత బట్టబయలు చేసింది, మీ ఇసుక మాఫియా పై ప్రశ్నించిన నేరెళ్ల బాధితులను ఏ పని చేసుకో రానివ్వకుండా దారుణంగా కొట్టి వారి జీవితాలను నాశనం చేశారని స్వయంగా కవిత చెప్పింది.కేటీఆర్ 5 కోట్ల రూపాయలతో ఐదు అంతస్తుల భవనం కట్టారు.కెసిఆర్ కు 60 ఎకరాలలో ఫామ్ హౌస్ ఉంది అది నేడు ఆరు వందల ఎకరాలు అయింది.హరీష్ రావు వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకున్నారు. 100 కోట్లతో హైదరాబాదులో విల్లాలు కొన్నారు. కవిత కు పెద్ద భవనం,ఫామ్ హౌస్ ఇవన్నీ ఎక్కడ నుండి వచ్చాయి ఇదంతా తెలంగాణ ప్రజలను దోచుకున్న సొమ్ము కాదా ?కేటీఆర్ అమెరికాలో 40 వేల కోట్లు, దుబాయిలో 25 కోట్ల పెట్టబడులు ఎలా పెట్టారని,హరీష్ రావు సింగపూర్ లో 25 వేల కోట్ల పెట్టుబడులకు డబ్బు ఎలా వచ్చిందో చెప్పాలి.కెసిఆర్ కుటుంబానికి దేశ విదేశాలలో కోట్ల రూపాయలతో వ్యాపారాలు ఎలా చేస్తున్నారు ఇంత డబ్బు ఇలా వచ్చింది అని ప్రశ్నిస్తున్నాం.కవిత ఆస్తుల పంపకాలలో గొడవలతోనే ఇదంతా బయటపడింది.కేసీఆర్ ప్రభుత్వంలో హైదరాబాదులో 30వేల ఎకరాల భూమి కబ్జాలో హరీష్ రావు, సంతోష్ రావు బినామీలుగా వ్యవహరించారు. అడ్డగోలు అవినీతికి పాల్పడి సిగ్గు లేకుండా కెసిఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణ ప్రజలను మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు,మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీతి నిజాయితీగా 18 గంటలు రాష్ట్ర ప్రజల కోసం ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం శ్రమిస్తున్నారు.నిధులను సమీకరించుకుంటూ పథకాలను అమలు చేస్తూ మా ముఖ్యమంత్రి గారు ముందుకు వెళ్తున్నారు.అన్ని పంపకాలు పోగా కెసిఆర్ దగ్గర ఉన్న 70,000 కోట్ల రూపాయలను సమానంగా పంచాలని కవిత డిమాండ్ చేస్తుంది,అక్కడ వచ్చిన పంచాయతీతో ఈ వ్యవహారం అంతా బయటపడింది.నాడు నిజాం కాలంలో నిర్మించిన సచివాలయం పునర్నిర్మాణంలో భాగంగా జరిపిన తవ్వకాలలో పచ్చ రంగు వజ్రాలు బయటపడ్డాయి,అందుకే తవ్వకాల సమయంలో మీడియాను సచివాలయం లోపలికి అనుమతించలేదు,ఆ వజ్రాలను సమానంగా పంచాలని కవిత డిమాండ్ చేసింది.అధికారం ఆస్తులు అంతా మీకేనా అని కవిత ప్రశ్నించడంతో కేటీఆర్ కవితపై ద్వేషం పెంచుకున్నారు.కెసిఆర్ ఆయన కుటుంబం జైలుకు వెళ్ళక తప్పదు. సిబిఐ విచారణ అనంతరం దోచుకున్న ప్రతి పైసా కక్కించడానికి కేంద్రం సహకరించాలి. కెసిఆర్ తొమ్మిది ఏళ్లపాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల పాలు అయ్యింది,తెలంగాణ ప్రజలు రోడ్డున పడ్డారు,కానీ కేసీఆర్ కుటుంబం మాత్రం ఆస్తులు పంపకాలలో గొడవలు పడుతున్నారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నేత సముద్రాల అజయ్, కల్వల ఆనంద్ పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మకు ఘన నివాళులు అర్పించిన బోయినపల్లి ప్రవీణ్ రావు



కరీంనగర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ ధీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు కరీంనగర్ లోని కలెక్టరేట్ రోడ్లో గల చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘన నివాళు లుఅర్పించారు. ఈ సందర్భంగా బోయినపల్లి ప్రవీణ్ రావు మాట్లాడుతూ నిజాం నియంతృత్వ పాలనపై తిరుగుబాటు చేసిన యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక చాకలి ఐలమ్మ అని తెలిపారు. తెలంగాణ శక్తిని చాటి చెప్పి ,మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన దీర, వీరవనిత చాకలి ఐలమ్మకు కరీంనగర్ బిజెపి పార్లమెంట్ పక్షాన ఘన నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని బోయినపల్లి ప్రవీణ్ రావు ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో,కార్పొరేటర్ నాగసముద్రం ప్రవీణ్,యువమోర్చా జిల్లా నాయకులు మునిగంటి కుమార్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపెల్లి శ్రీనివాస్, యువమోర్చ ఉపాధ్యక్షులు గుండారం సంపత్ , ఇసపెల్లి మహేష్ ,చిక్కుల కిరణ్, కొలిపాక అరవింద్ , ఆవూనురి భరత్, కొత్తకొండ వెంకటసాయి, మరియు తదితరులు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయండి

## తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోడీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించండి.

## ఎమ్మెల్సీ , సేవా పక్వాడ రాష్ట్ర కన్వీనర్ మల్క కొమురయ్య.



అల్గునుర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 17 నుండి తలపెట్టిన సేవా పక్షం కార్యక్రమాలను విజయవంతం చేయాలని ,అలాగే 17 సెప్టెంబర్ న తెలంగాణ విమోచన దినోత్సవం, ప్రధాని మోదీ జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్సీ ,సేవా పక్వాడ రాష్ట్ర కన్వీనర్ మల్క కొమురయ్య పిలుపునిచ్చారు. అలుగునూర్ లోని శ్రీ లక్ష్మీనరసింహ గార్డెన్స్ లో సేవా పక్షం జిల్లా కార్యాశాల జరిగింది. ఈ కార్యాశాల సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కా కొమురయ్య హాజరై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశనం చేశారు. పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి,జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డిలు ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు వివరించారు. 17న జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీలో రక్తదాన శిబిరాలను నిర్వహించాలన్నారు.18న స్వచ్ఛభారత్ కార్యక్రమం,ఆత్మనిర్భర భారత్ ,వికసిత్ భారత్ అంశాలపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో అసెంబ్లీ స్థాయిలో ప్రోగ్రాములు, చిత్రలేఖనం లాంటి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. 21న యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథన్ ను చేపట్టి , యువత విద్యార్థులను ఈ ప్రోగ్రాంలో భాగస్వామ్యం చేయాలని తెలిపారు. 25న దీన్ దయాళ్ జి కి నివాళులు అర్పించడం,బూత్ స్థాయిలో మొక్కలు నాటడం ,జిల్లా స్థాయిలో మేధావులతో సమావేశం, డాక్యుమెంటరీ ప్రదర్శన,ఖాదీ స్టాల్ సందర్శన కార్యక్రమాలను నిర్వహించా లన్నారు. 27 న అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలలో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాలు పంపిణీ చేపట్టాలని తెలిపారు. 2న మహాత్మా గాంధీకి , లాల్ బహుదూర్ శాస్త్రి లకు నివాళులు,పుష్పాంజలి అర్పించాలని, అదే రోజున ఖాదీ ఉత్పత్తుల కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోబాక్క మాజి జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ మాజీ మేయర్లు సునీల్ రావు, డి శంకర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిల రమేష్, వాసాల రమేష్ కన్నెబొ యిన ఒదెలు, బీజేపీ జిల్లా ప్రధానకర్యదర్శి మాడ వెంకట్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి ,సేవా పక్షం జిల్లా కో కన్వీనర్ దుర్శెట్టి సంపత్, గుర్రాల నిర్మల దేవి, జిల్లా అధికార ప్రతనిధులు బోంతల కళ్యాణ్ చంద్ర ,అలివేలు సమ్మిరెడ్డి ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు దండు కొమురయ్య, బిజేపీ జిల్లా పదాది కారులు, మండల పట్టణ. జోన్ .అధ్యక్షులు జెడ్పీటీసీ ప్రబరీలు సేవా పక్షం మండల కన్వీనర్లు కో కన్వీనర్ పాల్గొన్నారు.



## తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధైర్యశాలి, వీర వనిత చాకలి ఐలమ్మ

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): తొలి భూ పోరాటానికి నాంది పలికిన ధెట్కర్యశాలి, వీర వనిత చాకలి ఐలమ్మ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. శంకరపట్నం బిజెపి శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి ముందుగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరత్వం మరువలేనిదన్నారు.భూమి, భుక్తి , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పి, ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిన గొప్ప పోరాట యోధురాలు ఐలమ్మ అని తెలిపారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బిజెపి జిల్లా శాఖ పక్షాన ఆమెకు ఘరనివాళ్లు అర్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధనకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి అలివెల్లి సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు దశరాపు నరేందర్, మండల ఉపాధ్యక్షులు ఎల్కపాల్లి సంపత్, ఎస్టీ మోర్చ మండల అధ్యక్షులు బిజిలి సారయ్య, శక్తీ కేంద్ర ఇంఛార్జి రాచమల్ల శ్రీనివాస్, చుక్కల శ్రీకాంత్ పాల్గొన్నారు



## ఆపన్నులకు అభయస్తంగా సీఎంఆర్ఎఫ్

### మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండుర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మానకొండూర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మండలానికి చెందిన 100 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స పొందిన వంద మందికి 19వ విడతలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 33.31 లక్షల రూపాయలు మంజూరు కాగా,వాటిని చెక్కుల రూపంలో అందజేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, పార్టీ నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, కనకం అశోక్, వాల అంజిత్ రావు, గొల్లెన కొమురయ్య,సాయిరి దేవయ్య, కానిగంటి మల్లికార్జున్, కనకం కుమార్, మాతంగి సహదేవ్, ఎన్ బాపురావు, ఏగోళం శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు శంఖుస్థాపన

### సుడా నిధులు 15 లక్షలతో పనులు ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రవేశం ముందు గల జ్యోతిబా పూలే కూడలి సుందరీకరణకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,సుడా వైస్ చైర్మన్,మున్సిపల్ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పదిహేను లక్షలు సుడా నిధులతో సుందరీకరణ పనులు ఈ రోజు ప్రారంభించామని అన్నారు.గత కాంగ్రెస్ ప్రభుత్వంలో శ్రీధర్ బాబు మంత్రిగా పూలే విగ్రహం ఏర్పాటుకు మంజూరు ఇచ్చారని విగ్రహం చుట్టూ సుందరీకరణ చేసి గౌరవించుకోవాల్సిన బాధ్యత కూడా మనపై ఉందన్నారు.కూడలి సుందరీకరణకు స్థానిక నాయకులు పూలే అభిమానులు ఎప్పటినుండో అడుగుచున్నారని అంతేకాకుండా శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ద్వారం ముందు ఉందని అందుకే ఇచ్చిన హామీ మేరకు సుడా నిధులతో సుందరీకరణ పనులు చేపట్టామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దన్న సింగ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,స్థానిక నాయకులు ఎండి చాంద్,మల్లికార్జున్,వరాల నర్సింగం అస్థాపురం తిరుమల,ఊరడి లత, సుతారి లచ్చన్న,నాగి అశోక్, స్వప్న, శ్రీధర్ రెడ్డి,కిరణ్ రెడ్డి, పెరుక రాజేందర్, వెంకన్న,బూర్గుపల్లి రవీందర్,పిట్టల నర్సయ్య,పిఎల్ నర్సయ్య పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 11 సెప్టెంబరు 2025



## నైజాముల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ

కరీంనగర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): భూ పెత్తందారులు, నైజాముల అరచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో వీరనారి చాకలి ఐలమ్మ 40 వ వర్థంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని ప్రతిమ జంక్షన్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి మాజీ మేయర్ సునీల్ రావు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్రం పోరాట స్పూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ సునీల్ రావు మాట్లాడుతూ తొలి భూ పోరాటానికి, సామాజిక అధునిక పరిణామానికి నాంది పలికిన ధైర్యశాలి అన్నారు. ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి ఒక్కరు స్పూర్తిగా తీస్కోవాలని అన్నారు.భావి తరానికి ఐలమ్మ చూపిన తెగువ స్పూర్తి దాయకం అని,ఇలాంటి మహనీయులను స్పూర్తిగా తీస్కోవాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమ పోరాట యోధుల వర్ధంతి జయంతిలను జరుపుకుంటూ వారి స్మరించుకొవాలని పిలుపు నిచ్చారు. చాకలి ఐలమ్మ లాంటి యోధురాలిని యువత ఆదర్శంగా తీస్కోవాలని అన్నారు.

## చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు



కరీంనగర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు బీసీ సంఘం ఆధ్వర్యంలో పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం బీసీ మహిళా అయిన ఐలమ్మ పోరాటం వెలకట్ట లేనిదని అన్నారు.సరైన అక్షరాస్యత లేని సమయంలో కూడా ఒక మహిళా నైజాం సైన్యానికి భయపడకుండా వీరోచితంగా పోరాటం చేసిందని తెలిపారు.ఈ నాటి యువతి యువకులు ఐలమ్మ పోరాటాన్ని స్పూర్తిగా తీసుకోవాలని కోరారు.



## చాకలి ఐలమ్మ వర్ధంతి

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమ కెరటం ,తెలంగాణ వీర నారీ, చిట్యాల ఐలమ్మ చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైట్కర్యశాలి వర్ధంతిని పురస్కరించుకొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ,నాయకులు లింగాల భూపతి,పెద్దూరి తిరుపతి,సుద్దాల శ్రీనివాస్,ఆరేపల్లి బాలు,మైనార్టీ నాయకులు హమీద్,ఎగుర్ల ప్రశాంత్,కిషన్,చెన్న ప్రశాంత్, బండి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే): వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను బి.జోన్ రజక సంఘం ఆధ్వర్యంలో రామకృష్ణాపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బి.జోన్ రజక సంఘం అధ్యక్షుడు నడిగోట తిరుపతి,సిపిఐ జిల్లా కార్యదర్శి రాముడు లక్ష్మణ్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జమీందారులకు, జాగిర్దారులకు, రజాకార్లకు, భూస్వాములకు దొరలకు, వ్యతిరేకంగా వ్యవసాయ కూలీలను ఏకం చేసి ఉద్యమం చేసిన రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు మడి కంట రాజయ్య మహిళా అధ్యక్షురాలు జాలిగ%శీ% రాజేశ్వరి ,కోశాధికారి కంచర్ల శ్రీనివాస్, కార్యదర్శి నడిగోట నాగరాజు, ప్రధాన కార్యదర్శి కనకయ్య రజక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జీవన ప్రమాణాలు పెంపుపై సర్కార్ ప్రత్యేక దృష్టి

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



తిమ్మాపూర్, సెప్టెంబర్ 10(వాయిస్ టుడే): దివ్యాంగుల జీవన ప్రమాణాల పెంపుతోపాటు వారికి జీవనోపాధి కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు రాష్ట గిరిజన, మైనారిటీ,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్.ఏం.డి కాలనీలో స్వాతంత్ర సమర యోధుల ట్రస్టీ ఆధ్వర్యంలో నడుపుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్వీ.ప్రసాద్ కంటి ఆసుపత్రి సిద్ధిపేటశాఖ వారిచే నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ విద్యాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల జీవన ప్రమాణాలను పెంచడంతోపాటు వారికి జీవనోపాధి కల్పించడం కోసం 50 కోట్ల రూపాయలు వెచ్చించినట్టు చెప్పారు. ఉదాత్తమైన ఉద్దేశంతో మానసిక వికలాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ సభ్యులను మంత్రి అభినందించారు. సేవా భావంతో నిర్వహిస్తున్న ఇలాంటి పాఠశాలలకు ప్రభుత్వ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందన్నారు.తాను మంత్రినయ్యాక కరీంనగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాలకు చేయూతనందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పాఠశాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ ఈ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది జీత భత్యాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానన్నారు. రాష్ట్ర మంత్రి వర్గంలో తనకు చోటు దక్కడం వెనుక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృషి ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. దివ్యాంగులను ప్రేమతో ఆదరించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు సేవా సంస్థలు,దాతలు ముందుకు రావల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మానసిక వికలాంగులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఈ సందర్భంగా మంత్రిని కోరారు. దివ్యాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న సమరయోధుల ట్రస్ట్ ను ఆయన అభినందించారు.దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులు ఇస్తున్నామని రాష్ట్ర మానసిక వికలాంగులశాఖ డైరెక్టర్ శైలజ చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 60వేలకు పైగా దివ్యాంగులు ఉన్నారన్నారు. బాలభరోసా కార్యక్రమంతో ప్రత్యేకంగా సర్వే చేయించి,5ఏళ్లలోపు దివ్యాంగులైన పిల్లలను గుర్తించి వారికి సరైన చికిత్స అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సమర యోధుల ట్రస్ట్ చైర్మెన్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి,కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ పాల్గొన్నారు.



## ఐలమ్మ ఆశయ సాధన కోసం కృషి

మిర్యాలగూడ ఆగస్టు 10 (వాయిస్ టుడే ) : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె వి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి కోసం పోరాటం చేసిన మొదటి మహిళగా గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుకూరి బాలు, దేశి రెడ్డి శేఖర్ రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఐ.ఎన్.టి.యు.సి ఫిట్ కమిటీ ఎన్నిక

రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 10 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి బోర్డు చైర్మన్,ఎస్సి ఎంఎల్ యు ఐ.ఎన్.టి.యు.సి సెక్రటరీ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు, కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షులు కాంపల్లి సమ్మన్న, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ శెట్టి నరేందర్, మందమర్రి ఐఎన్టియుసి బ్రాంచ్ ఉపాధ్యక్షులు దేవి భూమయ్యల ఆధ్వర్యంలో బుధవారం ఆర్కె.పి సి.హెచ్.పి నూతన ఫిట్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఫిట్ కార్యదర్శిగా శనిగారపు రాములు, అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి చిలకల మధుబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా చంద్రమోహన్, జనరల్ షిఫ్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాంపెల్లి తిరుపతి, ఏ.రిలే ఆర్గనైజింగ్ సెక్రటరీ మంతెన గోపి, బి.రిలే ఆర్గనైజింగ్ సెక్రటరీ తుంగ కిరణ్, సి.రిలే ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్ శెట్టి తిరుపతి లు ఎన్నికయ్యారు.

## రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 10: ఈ నెల 13న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగ జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ బుధవారం లైబ్రరీ మీటింగ్ హాల్ లో న్యాయవాదులతో జరిగిన సమావేశంలో తెలిపారు. న్యాయవాదులు తమ వివాదాలను సామరస్యంగ త్వరగ పరిష్కరించుకోవడానికి జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాజీ కాదగిన సివిల్, క్రిమినల్, వివాహ బంధానికి సంబంధించిన కేసులు , ఎన్. ఐ యాక్ట్ మరియు మీడియేషన్ కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కావున కక్షిధారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, గోపికృష్ణ, అడపాల పార్వ తి, చిన్ని కృష్ణ, పురుషోత్తం రావు నిరంజన్ రావు, సీనియర్ జూనియర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

## నాగార్జున సాగర్ డ్యాం గేట్లు మూసివేత

### ప్రాజెక్టుకు స్వల్పంగా తగ్గిన వరద ప్రవాహం



నాగార్జునసాగర్ సెప్టెంబర్ 10 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు స్వల్పంగా వరద నీరు,తగ్గడంతో ప్రాజెక్ట్ అధికారులు బుధవారము ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మూసివేశారు, ఎగువనున్న శ్రీశైలం ప్రాజెక్టు జలవిద్యుత్ కేంద్రాల ద్వారా నీటి విడుదల కొనసాగుతుంది,ఈ నేపథ్యంలో సాగర్ ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 55,163 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టు ప్రధాన జలవిద్యుత్,కుడి,ఎడమ కాలువ ద్వారా నీటి విడుదల కొనసాగుతున్నాయి. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులుకాగా ప్రస్తుత నీటిమట్టం 589.20,అడుగులుగా ఉన్నది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతం 309.6546, టీఎంసీల నీరు ఉంది.కుడి కాల్వ ద్వారా 9,700,క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 9,349,క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 33,414, క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2400,క్యూసెక్కులు వరద కాలువ ద్వారా 300 క్యూసెక్కులు, నీటి విడుదల కొనసాగుతుంది,ప్రాజెక్ట్ నుంచి పూర్తిస్థాయి నీటి విడుదల 55,163 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది.శ్రీశైలం ప్రాజెక్టు కుడి,ఎడమ, జలవిద్యుత్ కేంద్రల ద్వారా నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 55,163 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది,సాగర్ ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటి నిల్వ ఉండడంతో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి స్వల్పంగా వస్తున్న నీటిని సాగర్ ప్రాజెక్ట్ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.

# వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ

### సాయుధ తెలంగాణ పోరాట ఫలితమే భూ ఎజెండా

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 10: వీర తెలంగాణ నిప్పు కణిక చిట్యాల ఐలమ్మ అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన వీర తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జరిగింది ముందుగా ఐలమ్మ చిత్రపటానికి కనకయ్య పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామ్రేడ్ చాకలి ఐలమ్మ చూపిన తెగువ ధైర్యం ఆనాటి పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. నైజాం సర్కార్ తన భూమిలో పంటను బలవంతంగా ఎత్తుకెళుతున్న తీరుకు నిరసనగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ అండతో తన పంటను కాపాడుకోవడానికి ఐలమ్మ చేసిన పోరాటం వలన పోరాటంలో పాల్గొనే ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చిందని అన్నారు. తనను తన కుటుంబాన్ని నైజాం మూకలు చిత్రహింసలకు గురిచేసిన ఏ మాత్రం భయపడకుండా తెగించి పోరాటం చేసిందని అన్నారు. ఐలమ్మ తన పంట కోసం సాగించిన పోరాటం మహత్తర తెలంగాణ ఉద్యమానికి ఊపునిచ్చిందని ఎంతోమంది కౌలు రైతులు, పేద రైతులు తమ పంటను రక్షించుకోవడానికి నైజాం నవాబు అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటంలోకి వచ్చారని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఫలితమే నేడు ఏ పాలకు ప్రభుత్వాలు వచ్చినా భూ ఎజెండాను ముందుకు తీసుకొస్తున్నారని ఇది కమ్యూనిస్టుల విజయమని కొనియాడారు వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో భవిష్యత్తు భూ పోరాటాలను పేదవాడికి భూమి దక్కేవరకు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ నాయకులు సందకూరి లక్ష్మి నందిపాటి రమేష్ విజయగిరి శ్రీనివాస్ వై వెంకటేశ్వరరావు అన్నవరపు ఇందిరా పద్మ సతీష్ విజయ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

